

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 13 మార్చి 2026

పేజీలు 12










## సీనియర్ జర్నలిస్టుపై తెలుగుతమ్ముళ్లు

# మూకుమ్మడి దాడి..

### భూ కబ్జా చేసిన తెలుగు తమ్ముళ్లు పై కథనం రాసినందుకు కులం పేరుతో బూతు పురాణం

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గంలో భూ కబ్జాదారుల ఆగడాలకు హద్దు పద్దు లేకుండా పోతుంది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాటలను కూడా లెక్కచేయకుండా కూటమి నేతలు కార్యకర్తలు చంద్రగిరి నియోజకవర్గంలో వీర విహారం చేస్తున్నారు. ప్రధానంగా పేరూరు పంచాయతీలో కూటమి నేతలు, కార్యకర్తలు ప్రభుత్వ భూమి కనబడితే చాలు కబ్జా చేసేందుకు పావులు కదుపుతున్నారు. కనీసం ఎమ్మెల్యే ని కూడా లెక్కచేయకుండా ఒకపక్క జనసేన సైనికులు మరోపక్క తెలుగు తమ్ముళ్లు వారి ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములను చివరికి కసం కాలువలను కూడా కబ్జా చేస్తున్నారు. మిగతా 8లో..

తెలుగుతమ్ముళ్లు దాడి చేయడంతో రక్త గాయాలతో రుయా ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతి



### చిత్తూరు పార్లమెంటు పరిధిలో మ్యాంగో బోర్డు ఏర్పాటుకు

# సహకరించండి

### కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** మామిడి రైతులు తమ ఉత్పత్తులకు న్యాయమైన, ప్రతిఫలదాయకమైన ధరలను పొందేలా చూడటానికి, ఉత్పత్తి, మార్కెటింగ్‌లను మెరుగ్గా నిర్వహించడానికి, ధరలను స్థిరీకరించడానికి చిత్తూరు పార్లమెంటు పరిధిలో "మ్యాంగో బోర్డును" ఏర్పాటు చేసి,గత రెండేళ్లుగా రెమ్యూనరేటివ్ ధరలు, ఎగుమతి అనిశ్చితుల కారణంగా నష్టాలను ఎదుర్కొంటున్న మామిడి రైతులను ఆదుకోవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు భారత మిగతా 5లో..

8లో



### శ్రీ కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో ఘనంగా

## శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

- ఈ నెల 14న సాయంత్రం 5 గంటలకు కళ్యాణోత్సవం
- తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుక

### నాయుడుపేటలో సీఎం పర్యటనను

## జయప్రదం చేద్దాం

● ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

4లో





4లో

### మత్స్యకారుల జీవితాల్లో ప్రధానమంత్రి

## మత్స్యయోజన పథకం ఒక వరం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

### జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి

# వదంతులు నమ్మవద్దు

### జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా నిల్వ ఉన్నాయి జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయంలో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల తో గ్యాస్ నిల్వల పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరా లో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవసరాల తో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు,డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.



# నరేంద్ర మోడీ యుద్ధంపై స్పష్టమైన వైఖరి తీసుకోవాలి

## - కాంగ్రెస్ నేత డాక్టర్ బత్తయ్య నాయుడు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు గత పది రోజులుగా ఇరాన్ దేశం పై మరణ హోమం చేస్తున్నారు, దానికి ప్రతీకారంగా ఇరాను గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికన్ యుద్ధసావరాలను, ఆయిల్ నివాసాలు మీద ప్రతీకారంగా దాడులు చేస్తున్నది. వెంటనే నరేంద్ర మోడీ స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కాంగ్రెస్ నేత డాక్టర్ బత్తయ్య నాయుడు ఒక ప్రకటంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రతిదానికి ట్రంప్ సూచనలతో ముందుకు పోతున్నారని, రష్యా చామురు సబ్సిడీ విధానంలో మనకు సప్లై చేస్తుంటే దాన్ని విరమించుకోవడం ఎంతవరకు సమంజసం అని, యుద్ధం తరువాత ట్రంప్ పర్మిషన్ తీసుకొని పునరుద్ధరించడం ఏమిటని అంతేకాకుండా వాణిద్య ఒప్పందంలో ట్రంప్ ఆదేశాలను పాటించడం తద్వారా భారత దేశంలో రైతులు , అన్ని రకాల వ్యాపారస్తులు , మత్స్యకారులు, కార్మికులు, వినియోగదారులు అనేక రకాల ఎగుమతి దారులు ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇప్పుడు కనీసం ట్రంప్ గురించి ఇరాన్ పై చేస్తున్న యుద్ధాన్ని గాని ఆయన చంపించిన సుప్రీం లీడర్ సనుభూతి తెలియజేయడం గాని భారతదేశం మోడీ నాయకత్వంలో కనుసన్నులలో మేలుగుతున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేత నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంట్లో ఇవన్నీ వివరంగా తెలియజేయాలన్నా భారత దేశ , విదేశాంగ విధానాన్ని అదేవిధంగా అనేక సమస్యలు మీద మాట్లాడనీయకుండా ప్రతిపక్షం నోరు నొక్కేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు, సీనియర్లను కలుపుకొని క్షేత్రస్థాయిలో మన నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చే సూచనలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని తద్వారా రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ .ఎస్ .బత్తెయ్య నాయుడు తెలియజేశారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో అన్ని రకాలు ప్రసాదాలు లభ్యం

### - ఈవో బికె వెంకటేశ్వర్లు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్.** శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల దర్శనార్థం విచ్చేయు భక్తులకు ఎప్పటిలాగ లడ్డు, వడ, పులిహోర, జిలేబి ప్రసాదాలను ఎలాంటి కొరత లేకుండా కౌంటర్ల ద్వారా విక్రయించడం జరుగుచున్నది. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో గ్యాస్ కొరత వల్ల ప్రసాదంల తయారీ నిలిపివేత అన్నది అవాస్తవం. మీడియాలలో వచ్చిన అసత్య వార్తలను నమ్మవద్దని భక్తులకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఈవో బి కే వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనార్థం వచ్చు భక్త జనావళికి తెలియజేసి శ్రీ జ్ఞాన ప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వార్ల కృపా కటాక్షములకు పాత్రులు కావాలని కోరారు.

## బియ్యపు వాణి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా భక్తులకు పండ్లు పంపిణీ

### - వైయస్సార్ పార్టీ నేత జి విజయ్ కుమార్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ నేత జి విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు, బన్, బిస్కెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు..

### - ఎమ్మెల్యే పులివర్తి నాని



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** టిడిపి వీరాభిమాని కృష్ణయ్య మృతి పార్టీకి తీరనిలోటుని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు గురువారం రాయల చెరువు పేట లో కృష్ణయ్య కర్మ క్రియలు హాజరైకుటుంబాన్ని పరామర్శించారు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు పార్టీ అన్ని విధాల కృష్ణయ్య కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు జనార్ధన్ చౌదరి,నాయకులు కొట్టే గిరిధర్ రెడ్డి రావుల గిరి లెక్కలు సురేంద్ర నాయుడు మహేష్ నాయుడు ఉమాపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారిసచివాలయం ఆకస్మిక తనిఖీ



**తిరుపతి రెవిన్యూ, మేజర్ న్యూస్:** ఎల్ బి.నగర్ సచివాలయంలో ఈరోజు జి ఎస్ డబ్ల్యూ యస్ జిల్లా అధికారి నారాయణ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా మొదట ఆధార్ సెంటర్ ను తనిఖీ చేసి మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేల గురించి విచారించి సంతృప్తి వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది మరియు విఆర్ఓ చంగల్ రాయులు పాల్గొన్నారు.

# అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించండి

### - విద్యుత్ శాఖ సి.జి.ఎం కృష్ణారెడ్డి





**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాబోవు వేసవికాలం దృష్ట్యా మండలంలో విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేకుండా, నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ఆ శాఖ చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. కృష్ణారెడ్డి అన్నారు.గురువారం పెనుమూరు మండలం మఠం పల్లి విద్యుత్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆయన మండలంలోని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యుత్ సిబ్బంది 24 గంటలు వినియోగదారులకు, రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన విద్యుత్ అందించాలన్నారు, సిబ్బంది ప్రజల పట్ల మర్యాదగా మెలగాలని, వారి సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉండి సంస్థకు పేరు తీసుకురావాలన్నారు. అలాగే పాత బకాయిల వసువుల్లలో నిర్లక్ష్యం చేయరాదని, వసువుళ్ళు చేయలన్నారు. వేసవికాలం లో ఎలాంటి అంతరాయ లేకుండా ముందు జాగ్రత్త ల తో విద్యుత్ ను అందించాలన్నారు.స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో విద్యుత్ సిబ్బంది పాల్గొనాలని కృష్ణా రెడ్డి కోరారు.

**నాట్య కళాకారుడికి ఘన సన్మానం..**

మహాభారత నాట్య కళాకారుడు మఠం పల్లి లక్ష్మీపతిని విద్యుత్ శాఖ సి.జి.ఎం కృష్ణారెడ్డి నటనలో తన ప్రతిభను కనబరిచారని ఇలాంటి కళాకారులను ప్రోత్సహించాలంటూ ఆయన అన్నారు. అనంతరం ఆయనకు ఘనంగా సన్మానం చేసి నగదు ను అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఈ ఈ లు సురేష్ కుమార్, బాబు, ఏ డి ఈ లు శేషాద్రి రెడ్డి, రవి, రఫీ పెనుమూరు ఏ ఈ తులసీ ప్రసాద్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు లక్ష రూపాయలు విరాళం



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట పట్టణంలోని సిఎస్ తేజ సెంటర్ వద్ద నిర్మిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఏర్పాటుకు ట్రినిటీ హాస్పిటల్ చైర్మన్ ఆదవరం నాగురయ్య హాస్పిటల్ డాక్టర్లు ఆదవరం సందీప్,ఆదవరం అనుదీప్ లు నాయుడుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు,మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీకి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ దిశలా వ్యాపింపజేసి,పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు రాజకీయాల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి పేదల పక్షపాతిగా వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు విరాళం ఇవ్వడం తమకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.

## మూడు రోజులపాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్** తూకివాకం విద్యుత్ ఉపకేంద్రం వద్ద నూతనంగా నిర్మించబడుతున్న 132/33 కెవి విద్యుత్తు లైన్ల మరమ్మతుల పనుల కారణంగా నేడు 13వ తేదీ శుక్రవారం నుంచి 15వ తేదీ ఆదివారం వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. కావున చంద్రగిరి,అలిపిరి,తిరుమలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఏపీ ట్రాన్స్కో సిబ్బందికి సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి పూజ వేడుకలు



**పెళ్లకూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెంబేడు నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్ర పటానికి రకరకాల పరిమళ పుష్పాలతో అందంగా అలంకరించారు.విద్యార్థులు అందరూ విచ్చేసి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు రావాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమలలో రెవిన్యూ, ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు







**తిరుమల, మేజర్ న్యూస్:** భక్తుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తిరుమలలోని హోటళ్లలో రెవిన్యూ, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆహార భద్రతా సిబ్బంది సన్నిధానం ప్రాంతం నుంచి తనిఖీలను ప్రారంభించారు. తిరుమలలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఉన్న హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు, తినుబండారాల దుకాణాల నుంచి ఆహార నమూనాలను సేకరించారు. వాటిని నాణ్యత పరీక్షల కోసం ప్రయోగశాలకు పంపించారు. ముఖ్యంగా ఐస్‌క్రీమ్‌లు, తాగునీరు, పాలు వంటి త్వరగా పాడయ్యే ఆహార పదార్థాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అన్ని హోటల్స్ లలో శాంపుల్స్ కలెక్ట్ చేశామని ఫుడ్ సేఫ్టీ అధికారి జగదీష్ తెలిపారు. శాంపుల్స్ పరిశీలనకు పంపామమని... ఫుడ్ సేఫ్టీ మెజర్మెంట్స్ పాటించకపోతే కచ్చితంగా ఆ హోటల్స్ పై చర్యలు తీసుకుంటామన్నారు. తిరుమలలో భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.

## జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి చెన్నారెడ్డి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరపున జిల్లా కల్లెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నేడు అనగా శుక్రవారం సాయంత్రం 05:30 తదుపరి. "ఇఫ్తార్ విందు" కార్యక్రమము చిత్తూరు పట్టణం మిట్టూరు,రెడ్డిస్ కాలనీ, జిల్లా అగ్నిమాపక కార్యాలయం సమీపమున గల ఉర్దూ షాదీమహల్ నందు రంజాన్ పర్వదినమును పురస్కరించు కొని నిర్వహించబడునని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి చెన్నారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీఓ



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** కర్లగట్ట గ్రామ పంచాయతీ ప్రీతిచామనూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గత కొద్ది రోజులుగా తాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు తెలిపారు. పాఠశాల దగ్గర వున్న బోరు పాడై నందున, త్రాగునీటి కొరకు ప్రవేటు వ్యక్తులపై ఆధారపడవలసి వస్తున్నదని, ఈ సమస్యను పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఎంపీడీఓ ను కోరారు. దీనిపై ఎంపీడీఓ స్పందిస్తూ కొత్త బోరు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని స్థానిక ఇంజనీరింగ్ సహాయకులను ఆదేశించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నభోజనమును ఇతర వసతులపై ఆరా తీసారు. ప్రస్తుతం వున్న పాఠశాల గది సరిపోవడము లేదని ప్రక్కనే వున్న పాడైన భవనమును తొలగించి పాఠశాల విస్తీర్ణముకు ప్రతిపాదనలు పంపాలని స్థానిక ఇంజనీరింగ్ సహాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికరి వంశీ, ఇంజనీరింగ్ సహాయకులు అశ్విని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అమృత, పాఠశాల చైర్మన్ గోవిందరాజులు పాల్గొన్నారు.

## శ్యామసుందరపురం పాఠశాలలో మొదలైన 'క్లీన్ డ్రైవ్'



**కోట, మేజర్ న్యూస్ :** కోట గ్రామ పంచాయతీ పరిధిలో గల అల్లారెడ్డి శ్యామసుందర పురంలోని మండల ప్రజా పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను, అసాంఘిక కార్యకలాపాల ఆవాసాలను మాజీ ఎంపీపీ నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి చొరవతో అధికారులు శుభ్రం చేయిస్తున్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు పాఠశాలను సందర్శించిన వినోద్ రెడ్డికి, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది అక్కడి ప్రమాదకర పరిస్థితులను వివరించారు. దీనిపై ఆయన తక్షణమే స్పందించి ఎంపీడీఓ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌తో మాట్లాడారు. ఆయన విజ్ఞప్తి మేరకు యుద్ధప్రాతిపదికన కూలీలను రంగంలోకి దించి పాఠశాల ప్రాంగణాన్ని శుభ్రపరుస్తున్నారు. సకాలంలో స్పందించి పాఠశాలలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమానికి చొరవ చూపిన వినోద్ కుమార్ రెడ్డికి, స్పందించిన అధికారులకు గ్రామస్తులు, ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మండలంలోని మెట్టు పుచ్చలపల్లి పరంధామ రెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారథి పలువురు ఉపాధ్యాయులు తెలిపారు.కోట మండలం, చెందోడుకు చెందిన ఎంవీ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో చికెన్ ఫాక్స్ వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా హోమియో మాత్రలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు,విశ్రాంత ఉపాధ్యాయుడు పి నాగు రెడ్డి,ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సింగ్ వృత్తి మానవాళికి నిస్వార్థ సేవ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నర్సింగ్ వృత్తితో మానవాళికి నిస్వార్థ సేవలందించే అవకాశం నర్సులకు రావడం అత్యుత్తమైన అవకాశమని, నర్సింగ్ వృత్తి సమాజానికి అత్యంత కీలకమని, రోగులకు సేవ చేయడం ఒక పవిత్రమైన బాధ్యతని పేర్కొన్నారు. మల్లంగుంటలోని వాగ్దేవి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ నందు విద్యనభ్యసిస్తున్న బిఎస్‌సి నర్సింగ్ విద్యార్థుల ల్యాంప్ లైటింగ్, ప్రతిజ్ఞ స్వీకార కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి నర్సింగ్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ కె.లావణ్య కుమారి మాట్లాడుతూ నర్సింగ్ వృత్తి సమాజానికి అత్యంత కీలకమని, రోగులకు సేవ చేయడం ఒక పవిత్రమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రపంచ నర్సింగ్ రంగానికి మార్గదర్శకురాలైన ఫ్లోరెన్స్ నైటింగేల్ సేవలను స్మరించుకుంటూ, ఆమె చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో నర్సింగ్ విద్యను అభ్యసించి, సమాజానికి సేవ చేసే ఉత్తమ నర్సులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోట భార్గవి, ఎం.గీత, టి.కీర్తి, జె.శివరంజని, సి.వనిత, బి.కల్పన, కె.పవిత్ర, జిఆర్ స్నేహ ప్రసన్న, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.




## అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

**- రూ.34 లక్షల విలువైన బంగారం, వెండి స్వాధీనం**

**- అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు**





**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తాళం వేసిన ఇళ్లలోకి చొరబడి దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు అంతర్రాష్ట్ర ముద్దాయిలను చిత్తూరు టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం పోలీసు అతిథి భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, డీఎస్పీ సాయినాథ్ రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య పోలీసు సిబ్బంది నిందితులను మీడియా ముందు హాజరు పరిచారు. అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు మీడియాతో మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రం, సేలం జిల్లాకు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను రెండవ పట్టణ పోలీసులు అరెస్టు చేసి నిందితుల వద్ద నుంచి సుమారు రూ.34 లక్షల విలువైన 151 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.6 కిలోల వెండి వస్తువులు రెండు కార్లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గత నెల ఫిబ్రవరి 5న దుర్గా నగర్ కాలనీలో నివసించే వరదరాజులు ఇంటికి తాళం వేసి స్వగ్రామానికి వెళ్లిన సమయంలో నిందితులు లల్లూ ప్రసాద్ (ఎ1), జనార్ధన్ (ఎ2) ఇంటి తలుపు పగలగొట్టి బంగారం, వెండి దొంగిలించారు. బాధితుడు ఫిబ్రవరి 6న పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు మార్చి 11న చిత్తూరు--గుడిపాల రహదారిలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో ఎ1 లల్లూ ప్రసాద్‌పై కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కలిపి 31 కేసులు ఉన్నట్లు తెలిసింది. ఎ2 జనార్ధన్‌పై ద్విచక్ర వాహనాల దొంగతనం గంజాయి అక్రమ రవాణా సంబంధిత 7 కేసులు ఉన్నట్లు వెల్లడించారు. నిందితులను కోర్టులో హాజరుపరచేందుకు పోలీసులు చర్యలు చేపట్టనున్నారని తెలిపారు. అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ ఘనపరిచిన రెండవ పట్టణ సీఐ నెట్టికంటయ్య, ఎస్సై రమేష్, ఇతర పోలీసు సిబ్బందిని అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు, డిఎస్పీ సాయినాథ్ అభినందించారు.

## ఏపీపీజీసెట్ కు గడువు పొడిగింపు



**-దరఖాస్తుకు మార్చి 19 వరకు అవకాశం**

**-ఇప్పటివరకు 12వేల ధరఖాస్తులు**

**- విసి, సెట్ ఛైర్మన్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఉన్నత విద్యా మండలి ఆదేశాల మేరకు ఏస్వీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏపీపీజీ సెట్-2026 దరఖాస్తుల గడువును ఈ నెల 19వ తేదీవరకు పొడిగించడం జరిగిందని వీసీ, సెట్ ఛైర్మన్ టాటా నర్సింగరావు తెలిపారు. ఎస్వీయూ వీసీ ఛాంబర్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండవ ఏడాది వర్సిటీకి పీజీసెట్ నిర్వహణ బాధ్యతలు ఇవ్వడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలోని 17 వర్సిటీలలో 30 సెబ్జెక్టులో పీజీ కోర్సులలో ప్రవేశాలకు మే 5 నుంచి 11వ తేదీ వరకు ఏపీపీజీసెట్ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా 13 ఆర్ట్స్, 14 సైన్స్, మూడు కామర్స్, ఎడ్యుకేషన్ సెబ్జెక్టులు ఉన్నాయని తెలియజేశారు. సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ పద్మావతి మాట్లాడుతూ మార్చి 9వ తేదీ నుంచి ఏపీపీజీసెట్ కు దరఖాస్తులు ప్రారంభం కాగా ఇప్పటి వరకు 12వేల దరఖాస్తులు అందాయని, పెద్దసంఖ్యలో కెమికల్ సైన్సు 2332, లైఫ్ సైన్సు 2133, కంప్యూటర్ సైన్స్ 1044, జువాలజీకి 801, బాటనీకి 679, కామర్స్ కు 576 అందాయని తెలిపారు. మిగిలిన అన్ని సబ్జెక్టులకు మాదిరిగా దరఖాస్తులు వస్తున్నాయని చెప్పారు. అపరాధరుసుము లేకుండా ఈనెల 19లోపు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, కో.కన్వీనర్ ఆచార్య దేవప్రసాద్ రాజు, కోర్ కమిటీ సభ్యురాలు ఆచార్య విజయలక్ష్మి పాల్గొన్నారు.



## కాళహస్తిలో వైభవంగా గురుదక్షిణామూర్తికి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణామూర్తి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతులు, ధూప దీప నైవేద్యములను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ కరుణాకర్ గురుకుల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, శ్రీకాళహస్తి పట్టణ పుర ప్రజలు పాల్గొన్నారు.

## జనం కోసం పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**

**- ఘనంగా 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** పేద ప్రజల గుండె చప్పుడు నుంచి, వారి సంక్షేమం కోసమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పేర్కొన్నారు. గురువారం నాయుడుపేట పట్టణంలో వైఎస్సార్‌సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు అత్యంత అట్టహాసంగా నిర్వహించాయి. ముందుగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి కిలివేటి సంజీవయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య భారీ కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి, పలువురు కౌన్సిలర్లు, వైకాపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు, పాల్గొన్నారు.





## ఘనంగా వైకాపా ఆవిర్భావం దినోత్సవం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పట్టణంలో వైయస్సార్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.వైకాపా 15 సంవత్సరాలు పూర్తి చేసుకొని 16 వ సంవత్సరంలోనికి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా వైయస్సార్ సర్కిల్ వద్ద పార్టీ శ్రేణులతో కలిసి వైయస్సార్ విగ్రహానికి జగనన్న కటౌట్ కు పాలాభిషేకం నిర్వహించి, కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసు దేవ నాయుడు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ భాష, కొత్త పాటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తరాజీ సర్వణ కుమార్,బుల్లెట్ జయశ్యం రాయల్, మున్నా రాయల్, పంతులు,కంట ఉదయ్ కుమార్, శ్రీవారి సురేష్, పటాన్ ఫరీద్, గోర, పజిల్, గఫూర్, మధు రెడ్డి, పసల కృష్ణయ్య, మెహబూబ్ భాష, ఆరిఫ్, కాసరం బాలాజీ, సునీత సింగ్, షర్మిల ఠాగూర్, టైలర్ శ్రీను, అస్లాం, కామి వెంకటేశ్వర్లు,లీల, వళ్లం గోపి, యానాదయ్య, డాక్టర్ శంకర్, ఆర్కార్డు శంకర్, ఆర్కార్డు శేఖర్, కుమార్, కంచి గురవయ్య, పెరుమాళ్ చౌదరి, ముని కృష్ణారెడ్డి, బావా జీ, కార్తీక్ రెడ్డి, ఆశాకిరణ్, కొగిలి సుబ్రహ్మణ్యం, అప్పిని సుధాకర్, భాస్కర్ ముదిరాజ్,గాది పాకుల కిరణ్, చింతా రాజేంద్ర, సునీల్, మనీ, జీవీకే రెడ్డి, జై కృష్ణారెడ్డి, బాహుబలి మోహన్, మునిశేఖర్, కాణిపాకం సురేష్, పురుషోత్తం గౌడ్, ముద్దుముడి రవి, రంగయ్య,పోలి గుణ, షఫీ, సాదిక్, ముని స్వామి, నజీర్, దివ్య, అమన్, షఫీ, సురేష్, సూర్య, సతీష్, వాసు, షబ్బీరుల్ల , నారాయణ, మణికంత తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**ఏపీలో గ్రామీణ మహిళలకు విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువచేసే దిశగా ఎన్డీఏ సర్కార్ పనిచేస్తోంది**

**ఎస్‌టిడబ్ల్యూ పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందిస్తోంది**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు వెల్లడి**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మహిళా సాధికారతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో గ్రామీణ మహిళలకు విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేసే దిశగా ఎన్డీఏసర్కార్ చర్యలు చేపట్టిందన్నారు. ఎస్‌టిడబ్ల్యూ పథకం ద్వారా మహిళల ఆర్థిక స్వావలంబనను పెంపొందిస్తోందన్నారు. అదే సమయంలో ఏపిలో అమలు చేస్తున్న ఎస్‌టీడబ్ల్యూ పథకానికి సంబంధించి, తాను లోక్‌సభలో భారతప్రభుత్వాన్ని వివరాలు కోరినట్లు వెల్లడించారు. తక్షణం స్పందించిన కేంద్ర విజ్ఞానశాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ లిఖితపూర్వకంగా సమాధానమిచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ పేర్కొన్నారు. పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వశాఖ గత ఐదు సంవత్సరాలలో మహిళల కోసం విజ్ఞానశాస్త్ర, సాంకేతిక పథకం పథకం క్రింద మంజూరు చేసిన ప్రాజెక్టులెన్ని ఏపిలో అమల వుతున్న వాటి వివరాలు. అలాగే మహిళల జీవనోపాధి, సాంకేతిక ప్రాప్యతపై దాని ప్రభావాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం పేర్కొన్న పథకం క్రింద ఏదైనా అంచనా వేసిందా అలా అయితే, దాని ముఖ్య ఫలితాలు ఏమిటి, అలా చేయకపోతే, దానికి కారణాలు ఏమిటి, అన్న అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని సంబంధిత మంత్రిత్వ శాఖ కోరారు. ఇందుకు తక్షణం స్పందించిన కేంద్ర విజ్ఞాన శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ, భూవిజ్ఞాన శాస్త్రాల సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు లేవనెత్తిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దీనికి సంబంధించిన వివరాలను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ గురువారం ఢిల్లీలో మీడియా వెల్లడించారు. భారత ప్రభుత్వం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ క్రింద మహిళల కోసం సైన్స్ అండ్ టెక్నాలజీ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.



మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని.. వారి జీవనోపాధి మెరుగుదల, శ్రమ తగ్గింపు, జీవన ప్రమాణాలకు లోబడి నాణ్యతను మెరుగుపరచడం కోసం సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడం, అనుసరణ,వ్యాప్తి ద్వారా మహిళల -కేంద్రీకృత సమస్యలను పరిష్కరించేందుకు లేవనెత్తిన అనువర్తిత పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్ట్‌లకు మద్దతు ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమం మహి ళలకు, ముఖ్యంగా గ్రామీణ, వనరుల-పేద ప్రాంతాల్లో ఈ సాంకేతికతలను సద్వినియోగం చేసుకునేందుకు , బదిలీ చేయడానికి ఫీల్డ్-లెవల్ డెమోన్స్ట్రేషన్, శిక్షణా కేంద్రాలను ప్రోత్సహించడానికి మహిళా టెక్నాలజీ పార్కుల స్థాపనకు కూడా మద్దతు ఇస్తోందని వివరించారు. గత ఐదు సంవత్సరాలలో, మొత్తం 43 ప్రాజెక్టులు మంజూరు చేసిన భారత ప్రభుత్వం, వాటిని దేశ వ్యాప్తంగా అమలు చేస్తూ మహిళ సాధికారతకు కృషి చేస్తోందని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర సహాయ మంత్రి డా.జితేంద్ర సింగ్ తెలియజేసిన అంశాలను తెలిపారు.

# సీఎం పర్యటనను జయప్రదం చేద్దాం : ఎమ్మెల్యే



**17న టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవానికి రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**

**శ్రీనివాస కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఈనెల 17న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయుడుపేట రాకను పురస్కరించుకుని, ఆ పర్యటనను కనీవినీ ఎరుగని రీతిలో జయప్రదం చేయాలని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పిలుపునిచ్చారు. గురువారం నాయుడుపేటలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నియోజకవర్గ ముఖ్య నాయకులతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయశ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా నాయుడుపేట లోని బిరద వాడ వద్ద నిర్మించిన టిడ్కోఇళ్ల సముదాయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి సకల సదుపాయాలతో కూడిన సొంతింటి కలను నిజం చేయడం రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె



పేర్కొన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి భారీ ఎత్తున జనసమీకరణ చేయాలని, పార్టీ శ్రేణులన్నీ సమన్వయంతో పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు, నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో మాజీఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నియోజకవర్గంలోని పలు మండలాల ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో నాయుడుపేట నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఘనస్వాగతం

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రేణిగుంట విమానాశ్రయానికి గురువారం విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి



నారా లోకేష్‌కు చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెక్కుడు కుప్పం షణ్ముగం రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. షణ్ముగం రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి మంత్రిని ఆత్మీయంగా అభినందించారు. అనంతరం జిల్లాలో విద్యా రంగ అభివృద్ధి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, యువతకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై సంక్షిప్తంగా చర్చించారు. నారా లోకేష్ రాష్ట్రంలో విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థులకు ఉత్తమ అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యా ప్రమాణాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళా వర్సిటీని సందర్శించిన అమెరికా ఎంబసీ ప్రతినిధులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళావర్సిటీని అమెరికాఎంబసీ ప్రతినిధులు గురువారం సందర్శించారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ ఫెలో ప్రాజెక్ట్‌లో భాగంగా అమెరికా ప్రభుత్వం తరఫున గత ఏడాది ఆగస్టులో ఏంజెలా సుసన్ బకులాను మహిళా వర్సిటీకి వచ్చారు. ఆమె విద్యార్థులకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్యాలు అకాడమిక్ రైటింగ్ బోధిస్తున్నారు. గత ఎనిమిది నెలలుగా ఆమె నివసిస్తూ విద్యార్థులు అధ్యాపకులతో చురుకుగా మమేకమై అనేక తరగతులు, వర్క్‌షాపులను విజయవంతంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో అమెరికా ఎంబసీ ప్రతినిధులు శ్వేతాఖన్నా డాక్టర్ నౌషీన్ అలీ (యు.ఎస్.కాన్సులేట్ జనరల్, హైదరాబాద్) విశ్వవిద్యాలయ సిబ్బందికి



ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్.ఉషా, అంతర్జాతీయ సంబంధాల డీన్ ప్రొఫెసర్ పి.విజయలక్ష్మి, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ప్రొఫెసర్ పి.హరి పద్మ రాణి, ఏంజెలా సుసన్ బకులా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ తరహా సహకార కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.

# ఘనంగా చలివేంద్రం ప్రారంభం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. టిటిడి పరిపాలన భవనం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి ప్రజలందరికీ మజ్జిగను పంపిణీ చేశారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించి వారి దాహార్తి తీర్చేందుకు చీర్ల చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మానవసేవే మాధవసేవగా ఎంతోమందికి సేవా కార్యక్రమాలు చేపడుతున్న చీర్ల కిరణ్ వారి సభ్యులను అభినందించారు. ఇదే స్ఫూర్తితో యువత తిరుపతిలో మరికొన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, ప్రధాన కార్యదర్శి వంకీపురం పవన్, కోశాధికారి గుంటూరు రేఖ, సభ్యులు మణికంఠ, అశోక్, అశోకన్, వెంకటనాగులు, రమణ, పార్థసారధి, రమాదేవి, ఈశ్వర్ నాయక్, సునీల్ కుమార్ యాదవ్, గుణ, తేజేశ్వర్ రెడ్డి, యోగేష్, నాగరాజు, కొమ్మ రెడ్డెప్ప, మల్లికార్జున, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు, క్యాంటీన్ ఉద్యోగులు, ట్రాన్స్పోర్ట్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో ప్రధానమంత్రి మత్స్యయోజన పథకం ఓ వరం

**మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మత్స్యకారుల జీవితాల్లో ప్రధానమంత్రి మత్స్య యోజన పథకం ఒక వరమని, మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందని ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్యయోజన పథకం ద్వారా సుమారు 77 వేల చేప పిల్లలను కుప్పం నియోజకవర్గంలోని మత్స్యకారుల సొసైటీలకు ఉచితంగా గురువారం అందజేశారు. ఇందులో భాగంగా చిన్న





బంగారునత్తం చెరువులో సుమారు 46వేల చేప పిల్లలను మత్స్యకారుల సొసైటీ ఆధ్వర్యంలో సంబంధిత అధికారుల సమక్షంలో చెరువులోకి వదలడం జరిగిందని వారు తెలిపారు. చేపలపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న ఎంతోమంది మత్స్యకారుల జీవితాల్లో ప్రధాన మంత్రి మత్స్య యోజన పథకం ఒక వరంగా నిలుస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్‌చైర్మన్ పీ.ఎస్. మునిరత్నం, పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, పెద్ద బంగారునత్తం పంచాయతీ సర్పంచ్ రవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చిత్తూరు పార్లమెంటు పరిధిలో మ్యాంగోబోర్డు ఏర్పాటుకు సహకరించండి

(మొదటిపేజీ తరువాయి)

**మామిడి రైతుల సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపండి**

**పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య ఆవిష్కరణల సహకారాన్ని ప్రోత్సహించండి**

**తిరుపతిలో డిఆర్‌డిఓ ఇండస్ట్రీ-అకడమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయండి**

**టెక్స్‌టైల్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో చిత్తూరులో ఏర్పాటు చేయనున్న మెగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెల్పండి**

**కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ**

ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, లోక్ సభలో తన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం నెలకున్న సమస్యలను సభ



ముందుంచారు. అదే సమయంలో వాటికి పరిష్కార మార్గాలను చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు "విజన్ 2047" లక్ష్యంతో, ఆంధ్రప్రదేశ్ను స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దాలనీ.., ఏపీని ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చడం కోసం చేస్తున్న కృషిని లోక్ సభలో ఆవిష్కరించారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఇటీవల లోక్ సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన జాతీయ బడ్జెట్ మెరుగైన ఆర్థిక క్రమశిక్షణ, ప్రణాళికను చూపుతుందన్నారు.

అన్ని రంగాలకు ఈ బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చిందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., వ్యవసాయ, రక్షణ రంగాలకు అధిక ప్రాధాన్యతనివ్వడం హర్షనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్లో క్షిపణులు, మందు గుండు సామాగ్రి, విమానాలు మొదలైన వాటికోసం ఐదు రక్షణ కేంద్రాలను గుర్తించి , వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగడం అభినందనీయ మన్నారు. స్వదేశీ రక్షణ ఉత్పత్తిని పెంచడానికి, ఉపాధిని సృష్టించడానికి ఆంధ్రప్రదేశ్లో రక్షణ పారిశ్రామిక కారిడార్ను ఏర్పాటు చేయాలని , అలాగే కాంపోనెంట్స్ , ఏరోస్పేస్,రక్షణ ఎలక్ట్రానిక్స్ పై దృష్టి సారించాలని చిత్తూరు ఎంపి భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. పరిశోధనా సంస్థలు, పరిశ్రమల మధ్య ఆవిష్కరణల సహకారాన్ని ప్రోత్సహించేందుకు తిరుపతిలో డి ఆర్ డి ఓ ఇండస్ట్రీ-అకడమియా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., టెక్స్ టైల్ మినిస్ట్రీ ఆధ్వర్యంలో చిత్తూరులో ఏర్పాటు చేయనున్న మెగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటుకు ఆమోదం తెలపాలని కోరారు.పీఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ వంటి చొరవల కింద మల్టిమోడల్ కనెక్టివిటీని పెంపొందించడానికి నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాలో ?17,647 కోట్ల పెట్టుబడి కోసం రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ కోచ్ 167 అమలులో ఉన్నాయని భారతదేశం జాతీయ రహదారి నెట్‌వర్క్ 2014లో 91,287 కి.మీ నుండి 2024లో 1,46,145 కి.మీకి విస్తరించిందనీ, ఇది 60% పెరుగుదల, కనెక్టివిటీ, లాగిస్టిక్స్ మెరుగుపడిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్రంలో సుమారు 15,000 కి.మీ రోడ్లను మెరుగుపరచడానికి ఒక కార్యాచరణ ప్రణాళికను కలిగి ఉన్నారనీ పేర్కొన్నారు. రోడ్లు ఆర్థిక వ్యవస్థకు జీవనాధారంగా మారబోతున్నాయని ఆయన నొక్కి చెప్పారు.అమరావతి మౌలిక సదుపాయాలతో పాటు ప్రయాణ, రవాణాను సులభతరం చేయడానికి ఔటర్ రింగ్ రోడ్డుతో సహా అమరావతికి 9,000 కోట్ల మౌలిక సదుపాయాల విస్తరణ ప్రణాళికకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం ఆనంద దాయకమన్నారు.

# ప్రారంభమైన ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్

**ఈనెల 24తో ముగియనున్న ఇంటర్ ప్రధాన పరీక్షలు**

**ఏప్రిల్ రెండవ వారంలో ఫలితాల విడుదలకు కసరత్తు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షల స్పాట్ వాల్యుయేషన్‌ను అధికారులు శరవేగంగా చేపడుతున్నారు. గత నెల 23 నుంచి జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన ఇంటర్ మొదటి, రెండవ ఏడాది పరీక్షలు ఈనెల 24 తేదీతో ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో పరీక్షలు నిర్వహిస్తూ మరోవైపు పూర్తయిన పరీక్షలకు స్పాట్ వాల్యూయేషన్‌ను ఇంటర్మీడియట్ అధికారులు నిర్వహిస్తున్నారు. గత వారం రోజుల నుంచి తిరుపతి జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల స్పాట్ వాల్యూయేషన్ కొనసాగుతోంది. ఇంటర్ పరీక్షలు పూర్తయ్యే సమయానికి సగం సబ్జెక్టులకు సంబంధించిన పరీక్షల వాల్యుయేషన్ పూర్తి చేయాలని అధికారులు కృషి చేస్తున్నారు. అలాగే లాంగ్వేజ్ సబ్జెక్టులకు సంబంధించి ప్రస్తుతం స్పాట్ కొనసాగుతున్నట్లు సమాచారం. ఎలాగైనా వచ్చేనెల మొదటి వారంలోపు స్పాట్‌ను పూర్తి చేసి ఏప్రిల్ రెండవ వారంలో లేదా మూడవ వారంలో ఫలితాలను విడుదల చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు సమాచారం.

**సెకండ్ ఇయర్ పరీక్షకు 313 మంది గైర్హాజరు**

జిల్లా వ్యాప్తంగా 84 పరీక్షా కేంద్రాలలో గురువారం జరిగిన ఇంటర్ సెకండ్ ఇయర్ కామర్స్ పేపర్-1, సోషియాలజీ పేపర్-1, ఫైనార్ట్స్, మ్యూజిక్ పేపర్-1 పరీక్షలకు 313 మంది గైర్హాజరైనట్లు ఆర్ఐఓ జి.రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఇందులో జనరల్ సబ్జెక్టులకు 4973 మందికి గాను 4660 మంది హాజరయ్యారని తెలియజేశారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, శుక్రవారం సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిజిక్స్ పేపర్-2 పరీక్ష జరగనుందని ఆ ప్రకటనలో తెలిపారు.




# చెక్ బౌన్స్ కేసులో మహిళకు జైలు

**స్పెషల్ కరస్పాండెంట్, మేజర్‌న్యూస్:**

చెక్ బౌన్స్ కేసులో తిరుపతి, శివ జ్యోతి నగర్‌కు చెందిన ఎం.పద్మావతికి ఆరు నెలలు జైలు శిక్ష ,పదివేల రూపాయలు జరిమానా విధిస్తూ తిరుపతి నాల్గవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గ్రంధి శ్రీనివాస్ గురువారం తీర్పు చెప్పారు. తిరుపతి, జీవకోన, రాజీవ్ గాంధీ కాలనీకి చెందిన పి.ముని రాజా వద్ద పద్మావతి 2021 ఫిబ్రవరి 26వ తేదీ 9 లక్షల రూపాయలను అప్పుగా తీసుకున్నారు. దానికి గాను ఆమె 2022 మార్చి మూడో తేదీ 9 లక్షల రూపాయలు చెక్కును ముని రాజాకు ఇచ్చారు. అతను ఆ చెక్కును బ్యాంకులో వేయగా అది భౌన్స్ అయింది. దీంతో అతను పద్మావతిపై చెక్ బౌన్స్ కేసు దాఖలు చేశాడు. నేరం ఆమెపై రుజువు కావడంతో న్యాయమూర్తి ఆమెకు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.



# ఎమ్మెల్యే వాహనానికి తప్పిన ప్రమాదం

**గూడూరు, మేజర్‌న్యూస్:** జువ్వలదిన్నె వద్ద జరిగిన మంత్రి నారా లోకేష్‌బాబు పర్యటనలో పాల్గొనేందుకు వెళుతున్న ఎంఎల్‌ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్‌కి తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతున్న సమయంలో సున్నపుబట్టీ ప్రాంతంలో ముందు వెళుతున్న లోకేష్ కాన్వాయ్ కారుని ఢీకొన్నట్లు తెల్సింది. జాతీయ రహదారిపై జరిగిన సంఘటన కొద్ది సేపు అందరూ అయోమయానికి గురిచేసినా సకాలంలో తేరుకున్న భద్రతా సిబ్బంది వాహన రాకపోకలను క్రమబద్దీకరించి పక్కకు తీసుకెళ్లారు. మరో వాహనంలో ఎంఎల్‌ఏ శంఖుస్థాపన కార్యక్రమానికి చేరకున్నారు. సంఘటన వివరాలు తెల్సుకున్న నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు ఎంఎల్‌ఏ క్షేమ సమాచారంతో ఊపిరి పీల్చుకున్నారు. పలువురు నాయకులు, అధికారులు ఎంఎల్‌ఏను పరామర్శించారు.

# రోడ్లు, కాలువల్లో చెత్తవేస్తే ఆన్‌లైన్ జరిమానాలు

**ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**

**సీసీ కెమెరాల ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసే వారిని సిసి కెమెరాల ద్వారా గుర్తించి ఆన్‌లైన్ జరిమానాలు విధించనున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా నగరంలోని ఏర్పాటు చేస్తున్న సిసికెమెరాల పనితీరును స్మార్ట్ సిటీ, కెల్ట్రాన్ సంస్థ, అప్కాన్స్ ప్రతినిధులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో భాగంగా నగరంలోని 20కూడళ్లు, 111 ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కెమెరాలను ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేస్తారని తెలిపారు. సిసి టివి సర్వైవ్ లెన్స్ ద్వారా నగరంలోని 111 ప్రాంతాల్లో సిసి టివి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారనన్నారు. వీటి ద్వారా కాలువల్లో, రోడ్లపైన చెత్త వేసేవారిని గుర్తించి జరిమానాలు విధించారు. తద్వారా నగరంలో చెత్త కుప్పలు పడకుండా చర్యలు చేపట్టవచ్చునని తెలిపారు. నగరంలో ఉత్పత్తి అయ్యే భవన నిర్మాణ వ్యర్థాలు వేసిన వారిని గుర్తించి జరిమానాలు విధిస్తామన్నారు. జూ పార్కు రోడ్డులోని 9 ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా అడవి జంతువుల కదలికలు గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టే వీలుంటుందన్నారు. అలాగే నగరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా భద్రత కల్పించే వీలుంటుందని తెలిపారు.



అలాగే నగరంలోని 20 కూడళ్ళ వద్ద ఏర్పాటు (అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టమ్) చేస్తున్నారన్నారు. వీటి ద్వారా వాహనాల సమయానికి అనుగుణంగా సిగ్నల్ మారడంతో కూడళ్ళ వద్ద ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. అత్యవసర వాహనాలు అంబులెన్సు వంటివి త్వరగా వెళ్లేలా సమన్వయం చేసి, ప్రమాదాలను తగ్గించే వీలుంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించిన వారికి ఈ-చలాన్ ద్వారా ఆన్లైన్ జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. నగరంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ సర్వైలెన్స్, కెమెరాల ద్వారా చెత్త వేయడం, భవన నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై పారవేయడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి చర్యలు కెమెరాల్లో నమోదు అవుతాయని తెలిపారు. వీటి ద్వారా ఆన్లైన్ జరిమానాలు విధిస్తామన్నారు. ప్రజలు నగరశుభ్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా జరిమానాలు తప్పించుకోవడంతో పాటు నగర అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, ఈఈ రవి, ట్రాఫిక్ పోలీసులు, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య, కెల్ట్రాన్, అప్కాన్స్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో సరస్వతి పూజ

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం పాలిచర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో సర్వసతి పూజను ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు వెళుతున్న సందర్భంగా సరస్వతి పూజ నిర్వహించారు. పరీక్షలు బాగా వ్రాసి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు చిన్నారులను దీవించారు.



## వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:**



వినియోగదారులకు తమ హక్కులపై అవగాహన అవసరం ఉందని, వారు కొన్న ప్రతి వస్తువుపై కొన్ని హక్కులు ఉంటాయని బిఐఎస్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ డి.కృష్ణవీర్ వర్మ పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ, ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో గురువారం వినియోగదారుల హక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐ.వి. లలిత కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రతి వాలంటీర్ సమాజంలో వినియోగదారుల హక్కుల అంబాసిడర్గా వ్యవహరించి వారి హక్కులపై అవగాహన అవసరమని తెలియజేశారు. జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు పి.రాజా రెడ్డి వినియోగదారుల ప్రాథమిక హక్కులైన సురక్షిత హక్కు, సమాచారం పొందే హక్కు, న్యాయపరమైన పరిష్కారం పొందే హక్కు గురించి వివరించారు. కార్యదర్శి ఎం.శ్రీనివాసులు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉన్న వ్యవస్థల గురించి అవగాహన కల్పించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ మధులేటి ఆహారంలో కల్తీ పదార్థాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. మార్కెట్లో ఆహార పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు, తయారీ తేదీ, గడువు తేదీ వంటి వివరాలను తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.ఆర్.భారతి డా.బి.విశాలి, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం పంపిణీ



**యాదమరి, మేజర్న్యూస్:** మండలంలోని మండలం 14 కండిగ ముస్లిం వాడ గ్రామానికి చెందిన ఇంతియాజ్ కు. 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన వల్లేరు అమర్నాథ్ నాయుడు ఇంతియాజు రెండు సంవత్సరాల క్రితం రాయి కొట్టే పనికి వెళ్ళినప్పుడు జరిగిన ప్రమాదంలో రెండు కండ్లు కంటిచూపు పూర్తిగా పోవడం జరిగింది. కుడి చేయి మనికట్టు వరకు దెబ్బతిని ఆసుపత్రి నందు చికిత్స చేసుకుంటున్నారు. ఈ విషయమై గతంలో పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్ సూచన మేరకు చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్కి తెలియజేయగా తక్షణమే స్పందించి చికిత్స కోసం ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేశారు తదుపరి చికిత్స కోసం సహాయం కోరగా బెంగళూరుకు చెందినవీ నాగరాజు నాయుడు, జి వెంకటేష్ నాయుడు వారి సహకారంతో ఇంతియాజ్ కు చికిత్స కోసం వల్లేరు అమరనాథ నాయుడు గురువారం వారికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ భార్య మునిర మాట్లాడుతూ మాకు సహాయం చేసినందుకు ఎమ్మెల్యే మురళీమోహన్ కి చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్కి, మండల పార్టీ అధ్యక్షులు మొరార్జీకి ప్రధాన కార్యదర్శి రబ్బికి, మైనార్టీ అధ్యక్షులు మునీర్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.

## స్త్రీల పురోగాభి వృద్ధికి జెండర్ సమానత్వం అవసరం

– ఏపీఎం గురుమూర్తి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో జెండర్ కార్యక్రమాలకు గురించి వివోఏలకు, మీా జుజ మెంబర్లకు, జెండర్ కమిటీలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఏపీఎం మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబము కుటుంబ స్థాయి నుంచే ఆడ మగ సమానమనే ఆలోచన ధోరణి రావాలని, మహిళా చట్టాల గురించి తెలియజేశారు మహిళలు వేధింపులకు గురికాకుండా ఉండేవిధంగా జాగ్రత్త తీసుకోవాలన్నారు. సంఘాలలో జెండర్ పాయింట్ పర్సన్కి తమ యొక్క యొక్క సమస్యల్ని తెలుపవచ్చు అన్నారు. అదేవిధంగా వివో, మీా శాక్ కమిటీలకు మహిళా సమస్యలను తెలుపవచ్చన్నారు మండల సమైక్యలో జెండర్ రిసోర్సె సెంటర్ సేవలను వినియోగించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భక్తవత్సలం మాట్లాడుతూ సైబర్ క్రైమ్ గురించి పూర్తిస్థాయిలో మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వివోఏలు, ఎమ్మెస్ ఈసీ మెంబర్లు ఈనారీలు , సీసీలు సుధాకర్, పార్వతమ్మ, అరుణ, ఎమ్మెస్ అకౌంటెంట్ స్వర్ణలత ఎమ్మెస్ అధ్యక్షురాలు, కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే సీకే.బాబు దంపతుల పెళ్ళి రోజు వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:**

చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సి కే బాబు దంపతుల 33వ పెళ్లిరోజు వేడుకలు వారి స్వగృహంలో అభిమానులు కార్యకర్తల మధ్య గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సీ కే.బాబు సహాయకుడు సురేష్ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తీర్థ ప్రసాదాలను సీకే.బాబు దంపతులకు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీకే.బాబు అనుచరులు,అభిమానుల పాల్గొన్నారు.





## గ్రామీణ కళాకారుల ఉపాధి అవకాశాలపై లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్:** గ్రామీణ కళాకారుల ఉపాధి, ఆదాయ స్థిరత్వం లాంటి పలు అంశాలపై తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మద్దిల గురుమూర్తి లోక్‌సభలో ప్రశ్నించారు. గ్రామ పరిశ్రమల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ ఉద్యోగ వికాస్ యోజన కింద చేతితో తయారు చేసే ఆభరణాలు, అలంకరణ వస్తువులను ప్రత్యేక భాగంగా చేర్చే ఆలోచన ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా కచ్ ప్రాంతానికి చెందిన వెండి ఆభరణాలు, బస్తర్ ప్రాంతానికి చెందిన ధోక్రా కళాఖండాలు, లాక్ ఆభరణాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎటికొప్పాక బొమ్మలు, పశ్చిమ బెంగాల్ పురులియా ప్రాంతంలోని సంతాల్ మహిళలు తయారు చేసే టెర్రాకోట ఆభరణాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ఈ పథకంలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తారా అని గురుమూర్తి ప్రశ్నించారు. అదేవిధంగా ఈ కళాకారులకు మార్కెట్ అనుసంధానం కల్పించడం, వారి ఆదాయం స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకునే ప్రతిపాదనలు ఉన్నాయా అని కూడా కేంద్రాన్ని కోరారు. ఈ ప్రశ్నకు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే లోక్‌సభలో సమాధనం ఇచ్చారు. గ్రామ పరిశ్రమల అభివృద్ధి కోసం ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ ద్వారా గ్రామ ఉద్యోగ వికాస్ యోజన అమలు అవుతోందని ఆమె తెలిపారు. ఈ పథకం కింద గ్రామీణ, సంప్రదాయ కళాకారులకు శిక్షణ అందించడం, అవసరమైన పనిముట్లు అందించడం వంటి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ఖనిజ ఆధారిత పరిశ్రమలు, వ్యవసాయ, ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు, వెల్నెస్, కాస్మెటిక్స్ పరిశ్రమలు, చేతితో తయారు చేసే కాగితం, లెదర్, ప్లాస్టిక్ పరిశ్రమలు, గ్రామీణ ఇంజినీరింగ్, నూతన సాంకేతిక పరిశ్రమలు, సేవా రంగం వంటి విభాగాల కింద ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. అయితే ప్రస్తుతం కచ్ వెండి ఆభరణాలు, బస్తర్ ధోక్రా కళాఖండాలు, లాక్ ఆభరణాలు, ఎటికొప్పాక వస్తువులు, పురులియాలో సంతాల్ మహిళలు తయారు చేసే టెర్రాకోట ఆభరణాలను ప్రత్యేక విభాగంగా చేర్చే ప్రతిపాదన ప్రస్తుతానికి లేదని మంత్రి స్పష్టం చేశారు.

## అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు

**గూడూరు, మేజర్న్యూస్ :** జువ్వలదిన్నె వద్ద ఏర్పాటు చేస్తున్న రక్షణ



పరికరాల ఉత్పత్తి పరిశ్రమ శంఖుస్థాపనలో ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ పాల్గొన్నారు. గురువారం ఉదయం జరిగిన శంఖుస్థాపన కార్యక్రమంలో మంత్రి లోకేష్‌బాబు పాల్గొనగా ఆయనతోపాటు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఎన్నడూ చూడలేదని ఇటు రాజదాని నుంచి అటు పరిశ్రమల వరకు దేనికదే అన్నట్లు సాగుతున్నాయని పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లు అన్నట్లు పాలన సాగుతుందన్నారు. నియోజకవర్గంలోనూ పారిశ్రామిక ప్రగతి జోరుగా సాగుతోందని తెలిపారు. చిల్లకూరు, కటో, వాకాడు మండలాల్లో పలు పరిశ్రమల ఏర్పాటుకు పనులు శర వేగంగా సాగుతున్నాయని తెలిపారు. స్థినక సంస్థల ఎంఎల్ఏసి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి లోకేష్బాబుకు రేణిగుంట విమానశ్రయంలో స్వాగతం పలికి అక్కడ నుంచి జువ్వలదిన్నెకు ఆయన వెంట ఉన్నారు.

## మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు



**తిరుపతి, మేజర్న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్‌లో ఈనెల 31వ తేదీ వరకు మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు కన్సల్టెంట్ ఆప్తమాలజిస్ట్ డాక్టర్ దగ్గుల దేవి భారతి ఒక ప్రకటనలో తెలిపారు. గిఫ్ట్ హర్ క్లియర్ విజన్ ప్రచారాన్ని డాక్టర్ అగర్వాల్ సాయి హాస్పిటల్ లో ప్రతి మహిళకు కంటి పరీక్ష చేయించాలనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా ప్రజలను ప్రోత్సహించే కార్యక్రమం చేపట్టడం జరిగిందని చెప్పారు. దేశవ్యాప్తంగా 20080కు పైగా ఐ హాస్పిటల్ విజన్ కేర్ సెంటర్ ల ద్వారా 10 లక్షల మంది మహిళలకు ఉచితంగా కంటి పరీక్షలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం అన్నారు. 9003888444 నెంబర్ కు కాల్ చేసి ఉచిత కంటి పరీక్ష కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో మహిళలు కుటుంబ బాధ్యతలు సంరక్షణ పనులకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తూ తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల నివారించగలిగే చూపుకోల్పోయే సమస్యల ప్రమాదం ఎక్కువగా ఉండటం ఒక కీలక సమస్యగా మారిందన్నారు. సకాలంలో వైద్య పరీక్షలు సరైన చికిత్స పొందడానికి అవకాశం ఉన్నాయని చెప్పారు.

## డ్వాక్రా సంఘాలు మహిళల అభివృద్ధికి బలమైన అస్త్రం



**గుడిపాల, 'మేజర్న్యూస్:** మండల మహిళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం ఏపీఎం సుధారాణి, సీసీలు, సంఘమిత్రలు కలిసి ఎంపీపీ కార్యాలయాన్ని సందర్శించి ఎంపీపీని సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ డ్వాక్రా సంఘాలు మహిళల అభివృద్ధికి బలమైన నిలుస్తున్నాయని తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి డ్వాక్రా సంఘాలు ఎంతో సహాయపడుతున్నాయని, గ్రామ స్థాయిలో మహిళా సంఘాలు మరింత చురుకుగా పనిచేసి మహిళల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మహిళలకు డ్వాక్రా లోన్లు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు మహిళా డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో వారి అభివృద్ధికి బలమైన పునాది వేశారని చెప్పారు. ఆ పునాదిపై నేడు మహిళలు ధైర్యంగా ముందుకు సాగుతూ కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాగే చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మహిళల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ వారికి అవసరమైన సహాయం అందిస్తున్నారని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీఎంని మహిళా సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీసీలు, సంఘమిత్రలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో "పరిగ్రాహ్ -2కె 26" వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**కోట, మేజర్న్యూస్ :** మండలం లోని విద్యానగర్ లోని యన్‌బికె ఆర్‌లో సివిల్ ఇంజనీరింగ్ విభా గం ఆధ్వర్యంలో పరిగ్రాహ్ – 2కె 26 ( జాతీయ స్థాయి శాస్త్ర సాంకేతిక సదస్సు ) ను మార్చి 18 వ తేదీన నిర్వహించనున్నారు. ఈ సదస్సులో భాగంగా దేశ వ్యాప్తంగా వివిధ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు పేపర్ ప్రెజంటేషన్, పోస్టర్ ప్రెజంటేషన్, టెక్నికల్ క్విజ్ మరియు కొన్ని స్పాట్ ఈవెంట్లను నిర్వహించబోతున్నారు. పరిగ్రాహ్ –2కె 26 వాల్ పోస్టర్ ను కళాశాల డైరెక్టర్ డా ॥వి. విజయ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు వారిలో దాగివున్న నైపుణ్యం, సృజనాత్మాకతను వెలికి తీయుటకు ఇది సరైన వేదికగా దోహదపడుతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. యం. శ్రీనివాసులు, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా .జి. హరినాథ రెడ్డి,సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా. పి. వి.సుబ్బారెడ్డి , కన్వీనర్ డా. కె. జగన్ మోహన్ రెడ్డి, కో– కన్వీనర్ శ్రీ.టి. చంద్రశేఖర్ , అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో రైతులకు రూ. 115.81 కోట్ల లబ్ధి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పీఎం కిసాన్–అన్నదాత సుఖీభవ మూడో విడత నిధులు శుక్రవారం రైతుల ఖాతాలో రూ. 6వేలు జమ కానుంది. అసోంలో జరిగే కార్యక్రమంలో శుక్రవారం సాయంత్రం సమయంలో ప్రత్యేక లైవ్ టెలికాస్ట్ ద్వారా ప్రధాని మోదీ, అస్సాం రాష్ట్రం లోనే గౌహతి నందు , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగే కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొని నిధులు విడుదల చేయనున్నారు. జిల్లాలో పీఎం కిసాన్ కిందరూ.2 వేల చొప్పున.. రూ. 33.51 కోట్లు విడుదల కానున్నాయి. అలాగే అన్న దాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4 వేల చొప్పున 2,05,753 మంది రైతులకు 5.82.30 కోట్లు విడుదల చేయనుంది. మొత్తం రూ.115. 81 కోట్ల మేర రైతులకు లబ్ధి జరగనుందని అన్ని నియోజకవర్గంలోని ప్రధాన కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు రూరల్ పరిధిలో గుడిపాల మండలం చిత్తూరు నియోజకవర్గ స్థాయిలో ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేయునట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి ఓ ప్రకటనలో తెలిపారు.

## నేడు రైతుకు పెట్టుబడి సాయం పంపిణీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం హామీల అమలు చేయడమే లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తోంది. అన్నదాత సుఖీభవ,పీఎం కిసాన్ పథకాల ద్వారా రైతుకు పెట్టుబడి సాయం పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరులోని షాదీ మంజిల్లో నేడు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్న కార్యక్రమానికి మండలం నుండి ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చిట్టమూరు వ్యవసాయ అధికారి నిరంజన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చిట్టమూరు మండలంలో 4898 మంది రైతులకు గాను 2 కోట్ల 84 లక్షలు రైతుల ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపిన ఏవో నిరంజన్ కుమార్ రైతు సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ హామీలు అమలు దిశగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వా నికి మద్దతుగా చిట్టమూరు నుండి ప్రజాప్రతినిధులు,పెద్ద ఎత్తున రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## అంగన్‌వాడీ కార్యక్రమాలపై అవగాహన



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ అడవి ములకలపల్లి గ్రామంలో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బాలింత, గర్భిణికి, 6 ఏళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందాలని సూచించారు. ఇందులో భాగంగా బాల్య వివాహాల నియంత్రణలో అన్ని శాఖలను ఎలా సమన్వయం చేసుకోవాలో తెలిపారు. మహిళా పోలీస్ వ్యవస్థ ద్వారా గ్రామస్థాయిలో బాలల పరిరక్షణ సమితులను ఏర్పాటు చేసి... వాటి ద్వారా బాలల పరిరక్షణను పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, స్థానిక నాయకులు బీరప్ప, వినోద్, చంద్ర, సూపర్ వైజర్ జయంతి, అంగన్వాడీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**– కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** నేటి విద్యార్థులే రేపటి భారత భాగ్యవిధాతలు అని గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేదరికం చదువుకు అడ్డంకి కాకూడదన్నదే నా సంకల్పం అని విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలు కష్టపడి ఇష్టంగా చదివి పరీక్షల్లో విజయం సాధించాలని కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు కురుగొండ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ దార అంకయ్య అండగా నిలిచారు. గురువారం కురుగొండ హైస్కూల్‌లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు తన సొంత నిధులతో సమకూర్చిన పరీక్షా సామగ్రిని ఆయన విద్యార్థులకు అందజేశారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు మరియు జామెట్రీ బాక్సులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అంకయ్య కి విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్థానిక నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుత్తూరులో వైకాపా జెండా ఆవిష్కరణ : మాజీ మంత్రి రోజా



**పుత్తూరు మేజర్‌న్యూస్ :** వైకాపా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ హాస్పిటల్ సమీపంలో మాజీ మంత్రి ఆర్కే రోజా వైఎస్ఆర్సిపి పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్కే రోజా మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ అంబేద్కర్ చేసిన సేవలు దేశ ప్రజలకు ఎప్పటికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తదుపరి పుత్తూరు సాయి బాబా దేవాలయం వద్ద సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు భోజనాన్ని పంపిణీ చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్త్రీలలో ప్రశ్నించే తత్వం లేకపోవడం దురదృష్టకరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహాభారతంలో ద్రౌపది లాంటి వారిలో ప్రశ్నించే గుణం కనబడుతుందని, నేటి సమాజంలో దాదాపు 10శాతం స్త్రీలలో ప్రశ్నించే ధోరణి లేకపోవడం దురదృష్టకరమని ఆచార్య సి.వాణి అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో సి.వి.రామన్ బ్లాక్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డాక్టర్ కటాక్షమ్మ పాల్ రాజ్ ధర్మనిధి ఉపన్యాసం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య కొల కలూరి మధు జ్యోతి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై కటాక్షమ్మ పాల్ రాజ్ ప్రపంచంలోనే మొట్ట మొదటి మహిళా రెవరెండ్ గా మాది పరిశ్రమను పరిచయం చేశారు. కటాక్షమ్మ పాల్ రాజ్ కోరిక మేరకు స్త్రీలను ప్రధాన వక్తలుగా పిలిచి ప్రతియేటా తెలుగు అధ్యయన శాఖ నిర్వహిస్తుందని కొనియాడారు. మహాభారతాన్ని అందరూ ఒకే కోణంలో చూస్తారని అందులో స్త్రీ పాత్రలను ప్రత్యేకించడం ప్రశంసనీయమన్నారు. డా.వై. సుభాషిణి మాట్లాడుతూ సమాజంలో స్త్రీల పట్ల వివక్షత అనునిత్యం కొనసాగుతోందని, స్త్రీని కేంద్ర బిందువుగా చేసుకొని ఈ సదస్సును నడుపుతున్నామన్నారు. సదస్సు ప్రధాన లక్ష్యం స్త్రీలను ప్రోత్సహించి, స్త్రీ సాధికారతను పెంపొందించడమేనన్నారు. గంగవరం శ్రీదేవి “మహాభారతంలో స్త్రీ” అనే అంశంపై మహాభారతంలో ఉన్నదే ప్రపంచంలో ఉన్నదని ప్రపంచంలో లేనిది అందులో లేదన్నారు. డా.బి.లక్ష్మీ ప్రియ, డా. యువశ్రీ, సాహితీప్రియలు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## తిరుపతిలో ‘బ్యాండ్ మేళ’ చిత్రం యూనిట్ సందడి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సారథ్యం లో రూపొందించిన ‘బ్యాండ్ మేళం’ చిత్రం యూనిట్ గురు వారం తిరుపతిలో సందడి చేశారు. ఈనెల 26వ తేదీన ‘బ్యాండ్ మేళం’ చిత్రం విడుదలను పురస్కరించుకుని చిత్రం ప్రమోషన్లో భాగంగా చిత్రం యూనిట్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం తిరుపతిలోని ఓ ప్రవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చిత్రం నిర్మాత కోన వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ నేపథ్యంలో సాగే ఎమోషనల్ ప్రేమ కథా చిత్రం ఈ బ్యాండ్ మేళం అని తెలిపారు. కోర్టు చిత్రంతో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న యువ నటీ నటులు హారో హర్ష రోషన్, హీరోయిన్ శ్రీదేవి ఈ చిత్రంలో తమ అద్భుతమైన నటనతో మరింత ఆకట్టున్నారని తెలిపారు. కోర్టు చిత్రం తర్వాత వీరు మరో మైలు రాయిని అందుకోవడంతో పాటు యావత్ ప్రేక్షకులను మరింత ఆకట్టుకోనున్నారని తెలిపారు. చదువు రాని కుర్రాడని హేళన చేసే నేపథ్యంలో తన టాలెంట్తో ప్రతిభా వంతుడుగా ఎలా ఎదిగాడు అనే ఆసక్తికర కథాంశంతో రూపొందించిన ఈ చిత్రం నేటి యువతరానికి చక్కటి సందేశం అందిస్తుందని తెలిపారు. చిత్రం హీరో, హీరోయిన్లు మాట్లాడుతూ మంచి కథతో పాటు తమ నటనా ప్రతిభను ఈ చిత్రం ద్వారా దర్శకుడు సతీష్ జువ్వాజి అద్భుతంగా రూపొందించారని తెలిపారు. ఈ చిత్రంలో తాము యాదగిరి, రాజమ్మగా నటిస్తూ ప్రేక్షకులను మన్ననలు అందుకునేలా కృషి చేశామని తెలిపారు. ఈ చిత్రం చివరిలో వచ్చే 30 నిమిషాల క్లైమాక్స్ ఒక అద్భుతమైనఅందుకునేలా కృషి చేశామని తెలిపారు. ఈ చిత్రం చివరిలో వచ్చే 30 నిమిషాల క్లైమాక్స్ ఒక అద్భుతమైన అనుభూతిని కలిగిస్తుందని తెలిపారు. ఈనెల 26న విడుదలయ్యే ‘బ్యాండ్ మేళం’ చిత్రాన్ని ప్రేక్షకులందరూ తిలకించి ఆశీస్సులు అందించాలని కోరారు. అనంతరం అభిమానుల మధ్య చిత్రం యూనిట్ సందడి చేస్తూసెల్ఫీలుతో ఆకట్టుకున్నారు.

## రైతులకు పరిశోధన ఫలితాలను అందించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీ వెటర్నరీలో గురువారం ప్రాంతీయ సదస్సును నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ సదస్సులో మొదటి రోజు శాస్త్రవేత్తలు తమ పరిశోధన పత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ఏపీతో పాటు కర్నాటక, తమిళనాడు నుంచి సుమారు 60 మందికి పైగా శాస్త్రవేత్తలు, పశువైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్వీ వెటర్నరీ వీసీ డాక్టర్ జేవీ రమణ పాల్గొని, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులకు పరిశోధన ఫలితాలను అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రెండు రోజు నేరుగా రైతులను హాజరుపరిచి వారితో ముఖాముఖి చర్చలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తద్వారా రైతులు పశువైద్య, రోజూవారి పశు సంబంధి విషయాలను తెలిజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పంజాబ్‌కు చెందిన డాక్టర్ ఉదయబీర్ సింగ్ చహాల్, హిమాచల్ ప్రదేశ నుంచి డాక్టర్ శివాని కటోచ్‌లు భారతీయ పశుపోషణ సంఘం ప్రతినిధులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన పలు పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, రాజమ్మ, రాణి, త్రివేణి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**– శ్రీకాళహస్తి జడ్జి శ్రీనివాస్ నాయక్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14 వతేదీ శనివారం జరుగు జాతీయ లోక్ అదాలత్ పట్టణంలోని కోర్ట్ ఆవరణలో జరుగుతుందని 12 వ అదనపు జిల్లా జడ్జ్ శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ. మార్చి 14 తేది శనివారం జరుగు జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలని కోరారు, రాజీమార్గంలో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనము ఆదా అవుతుందని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు, దానికి అప్పిలు ఉండదని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో అన్ని రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చు అని , రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో ప్రీలిటికేషన్ కేసులు అనగా కోర్ట్ లో పెండింగ్ లేని కేసులు రాజీ చేస్తారని కక్ష దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, లోక్ అదాలత్ జయప్రదం చేయాలని కోరారు. ముఖ్యంగా అన్ని శాఖల ఉన్నతాధికారులకు లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చూపాలని తెలిపారు.

## కుప్పం సెంట్రల్ పార్కుకు కె.జె.వి పార్కుగా పేరు పెట్టాలి

**– కుప్పం వాల్మీక సంఘం నేతలు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నడిబొడ్డులో ఉన్న సెంట్రల్ పార్కుకు రాజా కె.జె.వి. వెంకటపతి నాయిని పార్క్‌గా పేరు పెట్టాలని వాల్మీక సంఘం నేతలు గురువారం గవర్నమెంట్ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ కు వినతిపత్రంను అందించారు. పట్టణ నడిబొడ్డున ఉన్న రాజా కెజెవి వెంకటపతి నాయుడు కోట్ల విలువచేసే స్థలాన్ని పార్కుకేటాయించిన విషయాన్ని గుర్తుంచుకొని కుప్పం రాజా వారి విగ్రహాన్ని యధావిధిగా మరమ్మతులు చేసి విగ్రహానికి షెల్టర్ మెట్లు ఏర్పాటు చేయాలని..పార్కు లోపల గోడల మీద కుప్పం సంస్థానం గురించి, కుప్పం చరిత్ర గురించి ఆర్ట్స్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ వాల్మీకులు కులస్తులు రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బాబు నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కౌన్సిలర్ సురేష్ నాయుడు, ఎక్స్ జెడ్పిటిసి వేటప్ప నాయుడుబి, ఎక్స్ జెడ్పిటిసి ఎస్ఆర్ చంద్ర ప్రభాకర్, మునియప్ప రాఘవ పాల్గొన్నారు.

## నేడు రైతుల ఖాతాల్లో నగదు జమ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** పీఎం కిసాన్ –అన్నదాత సుఖీభవ పథకంను శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రారంభించినట్లు వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి ఒక పర్యటనలో తెలిపారు. శ్రీకాళహస్తి ఎంపీడీవో కార్యాలయంలో పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల బుక్‌లెట్‌ను టిటిడి ఈఓ ఎం.రవిచంద్ర గురువారం ఆవిష్కరించారు. టిటిడి నివాస గృహంలోని ఈవో చాంబర్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈఓ మాట్లాడుతూ మార్చి 17 నుండి 25వ తేదీ వరకు శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మార్చి 16న అంకురార్పణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు. అలాగే, మార్చి 19న ఉగాది ఆస్థానం, మార్చి 27 నుండి 29వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు, మార్చి 30 నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు తెప్పోత్సవాలు నిర్వహించనున్నట్లు ఈవో వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి స్వామి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈవో కోరారు. అంతకుముందు ఆలయ అర్చకులు టిటిడి ఈవో కు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో ఘనంగా శ్రీనివాస కల్యాణ మహోత్సవం

**ఈ నెల 14న సాయంత్రం 5 గంటలకు కళ్యాణోత్సవం**

**తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుక**



**చిన్నగొట్టిగలు, మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వరస్వామి వారి శ్రీనివాసకళ్యాణ మహోత్సవం చిన్న గొట్టిగల్లు మండలం, రంగన్నరగడ్డ గ్రామపంచాయతీ, కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ శనివారం సాయంత్రం 5 గంటలకు కొల్లాపురి అమ్మవారి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కళ్యాణోత్సవం ఘనంగా జరగనుందన్నారు. ఈ ఆలయానికి ప్రత్యేకమైన పురాణ చరిత్ర ఉన్నట్లు వేదపండితులు వివరించినట్లు పేర్కొన్నారు. వైకుంఠం నుంచి భూలోకానికి వచ్చిన శ్రీ వెంకటేశ్వర స్వామి పుట్టలో ఉన్న విషయాన్ని నారద మహర్షి గమనించి, ఆ విషయాన్ని కొల్లాపురి అమ్మవారికి తెలియజేసి నట్లు కథనం ఉంది. ఆ విషయం తెలుసుకున్న అమ్మవారు ఈ ప్రాంతానికి వచ్చారని చెబుతారు. అమ్మవారు ఎటు వెళ్లలేని స్థితిలో ఉన్నప్పుడు స్వయంగా వెంకటేశ్వరస్వామి ఎరుకుల సాని వేషంలో వచ్చి సోది చెప్పి దారి



చూపించినట్టు ఈ ప్రాంత చరిత్రలో ప్రస్తావన ఉందని తెలిపారు. అలాగే ఈ ఆలయాన్ని శివప్రసాద్ రెడ్డి వంశీయుల పూర్వికులు సుమారు 300 సంవత్సరాల క్రితం స్థాపించి నిర్మించారని, అప్పటి నుంచి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ భక్తులకు సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఇప్పటికీ ఆలయానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేస్తూ దైవ సేవలో కొనసాగుతున్నారని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్‌పై తెలుగు తమ్ముళ్ల మూకుమ్మడి దాడి

(మొదటిపేజీ తరువాయి)

కూటమి, తెలుగు తమ్ముళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వారిని జైలుకు పంపాలని జర్నలిస్టులు, జర్నలిస్టు సంఘాలు, పోలీసులకు జిల్లా కలెక్టర్, ఎస్పీకి విజ్ఞప్తి. అంతేకాకుండా ఆ కబ్జా చేసిన భూమిలో చిన్న చిన్న షెడ్లు వేసి కోట్ల రూపాయలు సంపాదించుకుని జేబులు నింపుకుంటున్నారు. పేరు పంచాయతీలో కసిం కాలువ సర్వేనెంబర్ 488లో, సి.మల్లవరం గ్రామపంచాయతీ గాంధీపురం సర్వేనెంబర్ 323లో, పేరూరు పంచాయతీలో సర్వేనెంబర్ 165/2లో కోట్లాది విలువైన ప్రభుత్వ భూమి భూకబ్జాలపై నేటి దినపత్రిక సూర్య తిరుపతి రూరల్ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతి గురువారం నేటి దినపత్రిక సూర్య న్యూస్ పేపర్ తిరుపతి చిత్తూరు జిల్లా ప్రధాన సంచిక మొదటి పేజీలో పేరూరు పంచాయతీలో... అడ్డు అదుపు లేని తెలుగు తమ్ముళ్లు అనే కథనాన్ని రాశారు. పత్రికలు ప్రచురించిన నేటి దినపత్రిక సూర్య సంబంధిత పేరూరు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు సీనియర్ జర్నలిస్ట్



ఉమాపతి ప్రయత్నించారు. అయితే అప్పటికే పంచాయతీలో కాపు కాసుకుని ఉన్న జన సైనికులు, తెలుగు తమ్ముళ్లు జగదీశ్వర్‌రెడ్డి, శివ, మహేష్, వారి అనుచరులు మొత్తం దాదాపు పదిమంది ఒక్కసారిగా సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతిపై దాడి చేశారు. ఈ దాడిలో సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతి ముఖం, చెవులు, తలపై, శరీరం మూకుంబడి దాడి చెయ్యడంతో చెవిలో నుండి రక్తం రావడం జరిగింది అంతే కాకుండా వీపుపై పొట్టపై శరీరంపై పిడుగుద్దులు గుద్దడంతో ముఖం చాలా ఎక్కువగా ఊదడం జరిగింది. అంతటితో ఆగకుండా కులం పేరుతో ఉమాపతిని వారు దూషించి నీ అంతు చూస్తాం ఇక నువ్వు భూమి మీద బ్రతకలేవు అని, ఇంక ఇక్కడ ఎక్కడైనా కనపడితే నిన్ను చంపివేస్తామని భయభ్రాంతులకు గురి చేశారు. రక్త కాయాలతో నేరుగా సీనియర్ జర్నలిస్ట్ రుయా ఆస్పత్రి ఎమర్జెన్సీలో చికిత్స పొందుతున్నారు. అతణ్ణి రుయా డాక్టర్ల బృందం సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతి ఆరోగ్య పరిస్థితి సమీక్షిస్తున్నారు. సీనియర్ జర్నలిస్ట్‌పై దాడి చేసిన పేరూరు పంచాయతీకి చెందిన ప్రధానంగా తెలుగు తమ్ముళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు కులం పేరుతో దూషించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, అలాగే కూటమి నేతలపై ఎమ్మెల్యే నాని వెంటనే స్పందించి వారి పదవులను తొలగించాలని సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతికి పోలీసులు, జిల్లా కలెక్టర్ , ఎస్పీ వెంటనే స్పందించి తగు న్యాయం చేయాలని సీనియర్ జర్నలిస్టులు, జర్నలిస్టుల సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

### సీనియర్ జర్నలిస్టుపై దాడిని ఖండించిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు

జర్నలిస్ట్ సంఘాలు నేటి దినపత్రిక సూర్య తిరుపతి రూరల్ రిపోర్టర్, సీనియర్ జర్నలిస్ట్ ఉమాపతిపై భూకబ్జా కవర్ చేసేందుకు వెళ్లిన ఇద్దరు కెమెరా మెన్ల కెమెరాలను ధ్వంసం చేయడం దుర్మార్గమైన చర్య అని, ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడ్డ వారిపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉదయం జరిగిన దాడిని తీవ్రం ఖండిస్తూ తిరుపతిలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, జర్నలిస్ట్ యూనియన్లు దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, పోలీస్ శాఖను కోరుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

## వాకాడులో 'కెన్సెస్' పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు రూ.780కోట్లతో భారీ పెట్టుబడి

**శ్రీసిటీ సాంకేతిక సహకారంతో అభివృద్ధి**

**5వేల మందికి ఉపాధి లక్ష్యం**

**సంస్థ ప్రతినిధి కె.ప్రభాకర్ రెడ్డి**

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలంలో పారిశ్రామిక ప్రగతికి సరికొత్త బాటలు వేయడం జరుగుతుందని ప్రభుత్వ పారిశ్రామిక విధానం 2025-29లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో 'కెన్సెస్ ఇండస్ట్రియల్ పార్క్' ఏర్పాటుకు అడుగులు వేయడం జరుగుతుందని ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ శ్రీసిటీ ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ ప్రతినిధి కె. ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.సుమారు 938.27 ఎకరాల విస్తీర్ణంలో రూ.780 కోట్ల భారీ వ్యయంతో ఈ పార్కును అభివృద్ధి చేసేందుకు కెన్సెస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ సంస్థ శ్రీసిటీ ప్రైవేట్ లిమిటెడ్‌తో సాంకేతిక ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.



**5 వేల మందికి ఉపాధి కల్పనే ధ్యేయం...** గతేడాది నవంబర్‌లో విశాఖపట్నంలో జరిగిన 30వ పెట్టుబడుల ప్రోత్సాహక మండలి సదస్సులో ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదిరినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ పార్కులో ప్రధానంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు కొలువుదీరనున్నాయి. తద్వారా స్థానికంగా సుమారు 5,000 మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. అందలమాల, పాతేటిపాళెం, వాగర్రు, బూడిదలవాగు, జెమిన్ కొత్తపాళెం, వాలమేడు, నామకాడు గ్రామాల్లోని తమ పట్టా భూములకు సంబంధించిన రికార్డులను సరిచేసుకోవడంలో భాగంగా సంస్థ ప్రతినిధి కె. ప్రభాకర్ రెడ్డి వాకాడు తహశీల్దార్‌కు వివరణ ఇచ్చారు..తమ పట్టా భూముల మధ్యలో ఉన్న అసైన్డ్, సి.జె.ఎఫ్.ఎస్ ఇతర ప్రభుత్వ భూములు తమకు అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఆ భూములు తమ స్వాధీనంలో లేవని, వాటికి సంబంధించి ప్రభుత్వం అందజేసే పరిహారం అసలైన లబ్ధిదారులు పొందేందుకు తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తహశీల్దార్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ భారీ పరిశ్రమ ఏర్పాటుతో వాకాడు ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## కోట లో వైస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం



**కోట, మేజర్‌న్యూస్ :** కోటపట్టణంలో గురువారం వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవం జరిగింది.కోట క్రాస్ రోడ్ లోని వైఎస్ఆర్ విగ్రహం వద్ద వైసీపీ కోట మండలం అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ వైయస్ఆర్ సీపీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అని వైఎస్ఆర్సిపి కోట మండలం అధ్యక్షులు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికై వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేశారని అన్నారు.రానున్న ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో ప్రజలు గెలిపించి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్ సీపీ కోట మండలం నాయకులు పాదర్తి రాధాకృష్ణారెడ్డి,దేవారెడ్డి నాగూర్ రెడ్డి,పాపారెడ్డి శశిరెడ్డి, చిల్లకూరు వెంకురెడ్డి,వేమారెడ్డి షనీల్ రెడ్డి,కోట మండల మహిళా అధ్యక్షురాలు ఎస్.కె రేష్మ, తిన్నెలపూడి సుధారెడ్డి, పల్లెమల్లు విజయసాయి రెడ్డి,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్సిపి

### – నియోజకవర్గ ఇన్చార్జ్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్ఆర్సిపి అని చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు గురువారం పివి పురం పంచాయతీలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి జండా ఆవిష్కరించి భారీ కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం జగన్మోహన్ రెడ్డి పార్టీని ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు వైసిపి లో అగ్రస్థానం ఉంటుందన్నారు కార్యకర్తల భుజాలపై నిర్మించిన పార్టీ వైసిపి పార్టీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏవి బ్రహ్మానందరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి భాను కుమార్ రెడ్డి ,విద్యార్థి విభాగం కార్యదర్శి ఓబుల్ రెడ్డి ,నాయకులు గిరీష్ కుమార్ రెడ్డి, నవీన్ రెడ్డి ,శేషాద్రి రెడ్డి ,యశ్వంత్ రెడ్డి ,శంకర్ రెడ్డి , అనుపల్లి పంచాయతీ సర్పంచ్ సాంబ యాదవ్, రాయలచెరువు పంచాయతీ సర్పంచ్ మారయ్య భాస్కర్ రెడ్డి ,భాస్కర్ రాయల్ , వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, ఇరగం రెడ్డి, చిరంజీవి నాయుడు,వైసిపి మండల ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు వెంకటేష్ , కొత్త వేప కుప్పం సర్పంచ్ హిమాల రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బి ఎన్ కండ్రిగలో ఘనంగా వైయస్సార్సీపి 16వ ఆవిర్భావ దినోత్సవం

**బి ఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ జనాల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. బి ఎన్ కండ్రిగ మండలంలో మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది.ముఖ్య అతిథులుగా సత్యవేడు ఇంచార్జ్ నూకతోటి రాజేష్ ,వైస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి బిరేంద్ర రాజు, భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.నాయకులు, కార్యకర్తల సమక్షంలో పార్టీ జెండాను ఘనంగా ఎగురవేసి, కేక్ కటింగ్‌తో చెసారు. నూకతోటి రాజేష్ మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల పార్టీ ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ, ప్రజల కోసం ఎప్పుడూ పోరాటం చేస్తుంది.ఈ పార్టీ జెండా కింద మనం అందరం కలిసి బిరేంద్ర రాజు, మరియు కె. మణి నాయుడు మాట్లాడుతూ మన పార్టీ ప్రజల కోసం పుట్టింది.ఈ 16 సంవత్సరాల్లో మనం ప్రజల కలలు నెరవేర్చాం.ముందుగా మరిన్ని విజయాలు సాధిస్తాం అని చెప్పారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఎహె సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాధం మరియు జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, రవి రెడ్డి, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి అజయ్ రెడ్డి గారు, జయచంద్ర నాయుడు, దేవదాసు రెడ్డి, రమేష్, సురేష్,సిద్దెశ్వర్, పరంధామయ్య, చెంచమ్మ, పెంచలయ్య, చంద్ర, వైస్ ఆనంద్, కిరణ్ యాదవ్, కారణి వెంకటేష్, కత్తి శివ,దేవేంద్ర పాల్గొన్నారు.




## వాడవాడలా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ వేడుకలు

**-చంద్రగిరి నియోజకవర్గంలో సంబరాల సందడి**
**-పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నిండుకున్న జోష్**
**-జెండాలు ఆవిష్కరించి కేక్ కట్ చేసిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావదినోత్సవం వేడుకలు వాడవాడలా సాగాయి. మండల కేంద్రాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకమై ఘనంగా నిర్వహించగా గ్రామ స్థాయిలో పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్‌సీపీ ఇన్‌చార్జి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొని నాయకులు, కార్యకర్తలతో మమేకమయ్యారు. ముందుగా మహా నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు నివాళులు అర్పించిన తరువాత పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఆ తరువాత అక్కడే కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలసి సంబరాలు చేసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 15ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న తరుణంలో చేపట్టిన ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న పార్టీ శ్రేణుల్లో ఫుల్ జోష్ నిండుకుంది. మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకోసం ఆయన వారసుడిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జనం ముందుకు తెచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ప్రజలే అండగా నిలబడతారని, అధికారంలో వున్నా, లేకున్నా ప్రజా సంక్షేమమే వైఎస్ఆర్‌సీపీ ప్రధాన అజెండాగా పెట్టుకున్నట్టు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత 15ఏళ్లుగా ఒకే జెండా, ఒకే అజెండా పెట్టుకుని పార్టీని నడిపిస్తున్న ఎందరో నాయకులు, కార్యకర్తలకు చేతులెత్తి మొక్కుతున్నానని, అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని పార్టీని గ్రామ స్థాయిలో పటిష్ట పరిచేందుకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవ్వాలని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సూచించారు. నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గజమాలలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు మహానేత వైఎస్ఆర్‌కు నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఆ తరువాత పాకాల ఆర్టీసీ బస్టాండు వద్ద దివంగత నేత వైఎస్ఆర్‌కు భారీ పూలమాలలతో నివాళులు అర్పించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అక్కడ పార్టీ నేతలు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. అలాగే అలాగే తిరుపతి రూరల్ మండలం దుర్గసముద్రం గ్రామంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. అలాగే చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండల కేంద్రాల్లో కూడా పెద్ద ఎత్తున పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. చివరగా చంద్రగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు కార్యకర్తలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఘనంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**గూడూరు, మేజర్‌న్యూస్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం పార్టీ శ్రేణులతో కలిసి ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇంచార్జి మేరుగ మురళీధర్ జెండా ఆవిష్కరణ చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులుపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మెరిగ మురళీధర్ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీని ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. బడుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఏ విధంగా సంక్షేమ పథకాలను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అందించిందో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎప్పుడు ఎప్పుడు ఎన్నికలు వస్తాయా మళ్లీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి సంక్షేమ రాజ్యాన్ని స్థాపించుకుందామా అని ఎదువరుచూస్తున్నారని పేర్కొన్నారు. గూడూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులకు మహిళలకు యువతకు అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఏ కార్యక్రమం ముందుకు వచ్చిన అందరూ కలిసి బాధ్యతయుతంగా విజయవంతం చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బొమిడి శ్రీనివాసులు, మహేంద్రెడ్డి, మల్లు విజయ్‌కుమార్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, నందవరం సుబ్బారావు, నాయకులు మరియు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిల్లకూరులో....**

చిల్లకూరు మండలం కోట క్రాస్ రోడ్డు దగ్గర మహా నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద నాయకులు ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లకూరు మండలం అధ్యక్షులు యద్దల మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కడివేడు ఉప సర్పంచ్ జక్కం రెడ్డి మధుసూదన్ రెడ్డి, యదనపర్తి మనోజ్ కుమార్ రెడ్డి, ఎల్లా శ్రీనివాసులు రెడ్డి, కట్టా రవీంద్రారెడ్డి, బాబు, నక్క రాజేష్, కడివేడు గ్రామ కమిటీ అధ్యక్షులు దర్శ గుంట సుబ్రహ్మణ్యం పల్లెపాటి శ్రీనివాసులు యస్ కె నజీమ్ వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్నే మా నమ్మకం.. మళ్ళీ ఆయనే మా ముఖ్యమంత్రి

**- మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి**
**-ఓజిలిలో మిన్నంటిన వైఎస్సార్‌సీపీ ఆవిర్భావ సంబరాలు**
**--ఘనంగా పార్టీ జెండా ఆవిష్కరించిన వైకాపా నేతలు**



**ఓజిలి, మేజర్ న్యూస్:** రాష్ట్ర చరిత్రలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలన ఒక సువర్ణ అధ్యాయమని కులం, మతం, వర్గం చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలను అందించిన ఏకైక నాయకుడు జగనన్నేనని మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణా రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన ఓజిలిలో గురువారం అత్యంత అట్టహాసంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పాదర్తి హరినాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి.మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ,దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి, జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పాదర్తి హరినాథ్ రెడ్డి, ఎంపీపీ గడ్డం అరుణ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పుట్టిన పార్టీ వైఎస్సార్‌సీపీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేశిరెడ్డి మధుసూదన్ రెడ్డి, వైస్ ఎంపీపీ లెక్కల ప్రసాద్ నాయుడు,కో ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాషా ,కొండూరు దామోదర్ రాజు, సర్పంచ్ పిండుకూరు మౌనిక రెడ్డి, సర్పంచ్ గోపాలయ్య, సర్పంచ్ కొండూరు ప్రభాకర్ రాజు, ఉప సర్పంచ్ సుకుమార్ రాజుదామోదర్ రాజు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిండుకూరు మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనాయకులుగెడిశ్రీధర్.రెడ్డి ,షేక్ .అజమతుల్లా ,సుబ్బానాయుడు, కాకాని రవి,గ్రద్ద గుంట ప్రసాద్ నాయుడు, ఎద్దు పెంచలయ్య, బట్టా అనిల్ కుమార్ యాదవ్ , వైకాపా యువ నాయకులు విక్కీ యాదవ్ , ముమ్మడి మహేష్ , దాసరి సాయి, మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు , తదితరులు, పాల్గొన్నారు.

## వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సుశీల్ కుమార్ రెడ్డి

**సత్యవేడు, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి పార్టీ లక్ష్యం ఎప్పుడు ప్రజల పక్షమేనని తిరుపతి జిల్లా సత్యవేడు వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం సత్యవేడులో వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో సుశీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక వినూత్న పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ పార్టీని స్థాపించి ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు.రాబోయే 2029 ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి వచ్చి ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పార్టీ శ్రేణుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏవీఎం బాలాజీ రెడ్డి,నిరంజన్ రెడ్డి, బెల్ట్ రమేష్, వైస్ ఎంపీపీ సరవన,బొప్పన సోమశేఖర్ రెడ్డి, మస్తానమ్మ, శ్రీధర్ రెడ్డి,పళని,ఎంపీ రవి,జోసెఫ్ ఆనందయ్య,తదితర పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హెచ్‌పివి వ్యాక్సిన్ ప్రారంభం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం తొట్టంబేడు పీహెచ్సీలో తొట్టంబేడ్ పిహెచ్‌సీ డాక్టర్ సాయిపూజ 14 సంవత్స రాలు పైబడిన విద్యార్థినిలకు గురువారం వ్యాక్సిన్ వేశారు. ఆమె మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ బాలికలకు తప్పకుండా ఈ వ్యాక్సిన్ను వేయించాలని విజ్ఞప్తి చేశారు. 14 ఏళ్ళు నిండిన బాలికలు క్యాన్సర్ బారిన పడకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాక్సిన్ను ఉచితంగా అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎన్. నీరజ, పిహెచ్ఎన్. సంపూర్ణమ్మ, సూపర్వైజర్ ధనమ్మ, ఏఎన్ఎం వరలక్ష్మి, సంధ్య, లిఖిత్ పాల్గొన్నారు.



## కిశోర బాలికలు హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలి

**రామచంద్రాపురం, మేజర్‌న్యూస్:** కిశోర బాలికలు, 14 నుంచి 15 సంవత్సరాల వయస్సు వున్న ప్రతి బాలిక హెచ్పీవీ (యూమన్ ఫపిలోమా వైరస్) వ్యాక్సిన్ వేయించు కోవాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ డైరెక్టర్ ఎన్.మురళీమోహన్ (చిన్నబాబు) కోరా రు. గురువారం కమ్మపల్లి పీహెచ్సీలో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ డైరెక్టర్ ఎన్.మురళీ మోహన్ (చిన్నబాబు) ఈ వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లా డుతూ గర్భస్థ క్యాన్సర్ ముందస్తు నివారణకు కేంద్ర ప్రభుత్వ చొరవతో మూడు నెలల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడంతో జీవితాంతం గర్భస్థ క్యాన్సర్ నుంచి ఉపశమనం పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కమ్మపల్లి పీహెచ్సీ డాక్టర్ చత్ర ప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మురళీకృష్ణ వైద్య సిబ్బంది రమేష్ బాబు, ప్రమీల, సుబ్రహ్మణ్యం, పి జయలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడిన ప్రజా సంక్షేమం కోసం ప్రజల





సమస్యలను తమ సమస్యలుగా తీసుకొని వాటి కోసం పోరాడుతున్న ఏకైక పార్టీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పెనుమూరులోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన కార్యాలయం ఆవరణలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. దివంగతనేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం సాతంభాకం ఎంపీటీసీ యశోదరెడ్డి చేతుల మీదుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టారు. అలాగే పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు పంచిపెట్టారు. ఆమె మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం కూడా అంతే అసాధ్యం. 2029లో మళ్లీ జగన్ నాయకత్వంలో పార్టీ అధికారంలోకి రావడం ఖాయం..ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై, జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి ఇప్పటి నుంచే నడుం బిగించాలని పిలుపు నిచ్చారు..ప్రస్తుత ప్రభుత్వం దోపిడీయే ధ్యేయంగా సాగుతోంది. అక్రమంగా భూములు లాక్కోవడం,అవినీతికి పాల్పడటమే పనిగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొరస్వామి యాదవ్, కార్యవర్గ సభ్యుడు దూది మోహన్, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, ఉమాపతి, రూపేష్, దాము, లక్ష్మీపతి, నరసింహారెడ్డి, మోహన్ శెట్టి, పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం మండల కేంద్రంలోని కరిడివారిపల్లె గ్రామం వైఎస్ఆర్ విగ్రహం నందు విగ్రహానికి గజ మాల వేసి జెండా ఆవిష్కరించి, భారీ కేక్‌ను కట్ చేసిన పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్‌కుమార్. ఆయన మాట్లాడుతూ ఒక్కడితో ప్రారంభమైన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేడు మహావృక్షమైంది. వీధి వీధినా ఊరూరా ప్రతి గ్రామాన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని చాటుకున్నది. రాజకీయాల్లో ఎన్నో ఆటు పోట్లు ఎదుర్కొని ప్రజాసంక్షేమం కోసం నిత్యం పరితపిస్తూ ముందు కు సాగుతున్నది. 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్త లు, నాయకులు, అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేసిన పూతలపట్టు నియో జకవర్గం సమన్వయకర్త డాక్టర్ సునీల్ కుమార్.





ఈ కార్యక్రమంలో సర్పంచ్ అశారాజేష్, మాజీఎమ్మెల్యే లలిత కుమారి, రాష్ట్ర పాలఏకరి విభాగం అధ్యక్షు లు ఎం.బి.కుమార్ రాజా, ఎంపిపి అమరా వతి, జడ్పిటిసి సోమశేఖర్,వైస్ ఎంపిపిలు శిరీష్ రెడ్డి, తోటా జయకుమార్, సీనియర్ నాయకులు ప్రకాష్‌రెడ్డి, థామస్, దత్తాత్రేయ రెడ్డి, రాష్ట్ర రైతు, మైనార్టీ, సోషల్ మీడియా విభాగం కార్యదర్శులు ప్రవీణ్ రెడ్డి,సర్దార్, కిషోర్ కుమార్ రెడ్డి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జయశంకర్, జిల్లా కార్యదర్శి తోటా గోవిందస్వామి, జిల్లా ట్రేడ్ యునియన్ కార్యదర్శి రఘుపతిరాజు, నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు పాలాక్షిరెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు. మహేంద్ర, బిసియువజన, మహిళా, రైతు, సోషల్ మీడియా, పంచాయతీరాజ్ విభాగం, మైనార్టీ అధ్యక్షులు మోగిలీశ్వర్, గజేంద్ర, వాణిప్రియా, అరుణామల్ రెడ్డి, శైలేష్ బాబు, వెలుతురు చేను సుబ్రమణ్యం, షాకీర్, భరత్ రెడ్డి, ఎల్లప్ప, కామరాజు, స్థానిక నాయకులు రాఘవ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బాబు, అశోక్, మహేంద్ర, జగదీష్, ఖాదర్, కుమారస్వామి, కరుణాకర్, ముబారక్, విజయ్ కుమార్, శ్రావణ్, గోపి, రాజా, చిట్టి బాబు, హరి, కార్తిక్, ప్రశాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 15న తిరుమలలో తాళ్లపాక అన్నమయ్య వర్ధంతి మహోత్సవం

**తిరుమల, మేజర్‌న్యూస్:** పదకవితా పితామహుడు తాళ్ళపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతి మహోత్సవాన్ని మార్చి 15న తిరుమలలో టీటీడీ నిర్వహించనుంది. శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఊరేగింపుగా బయల్దేరి సాయంత్రం 6 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించనున్నారు. అటు తరువాత స్వామివారు ఉభయదేవేరులతో కలిసి ఆలయానికి వేంచేపు చేస్తారు.

## ఘనంగా ఏల్పురం పాఠశాల వార్షికోత్సవం.. రూ.50వేలు ఆర్థిక సాయం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం ఏల్పురం ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడిపాల మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు అధ్యక్షత వహించి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందచేశారు. అనంతరం పదోతరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు విద్యా సామాగ్రి అయిన ప్యాడ్, పెన్నులు, పెన్సిల్లు, జామెంటరీ బాక్సులు తదితర వస్తువులను అందించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను అలవరచుకోవాలని సూచించారు. పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయాలుగా ఉంటా యని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శిం చాలని తెలిపారు. ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక




ప్రాధాన్యత ఇస్తోందని, పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ నగర్‌లో వైయస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని, 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా రాజీవ్ నగర్ జగనన్న గుడి దగ్గర 16 కేజీలు కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, కేక్ కటింగ్‌లో పాల్గొని, కేక్‌ని కట్ చేసి వైయస్సార్ నాయకులు నడుమ సంబరాలు జరుపుకున్నారు. ఉన్నం వాసుదేవ నాయుడు మాట్లా డుతూ నాడు వైయస్సార్ నేడు జగనన్న కష్ట కాలంలో దాడుల కు తట్టుకుని 30ఏళ్లలో జరిగిన అభివృద్ధిని ఐదు సంవత్సరా లలో ముఖ్యమంత్రిగా జగనన్న చేసి చూపించారుని, అదేవిధం గా జగనన్న తన తండ్రి జాడలలో ప్రజల్లో గుండెల్లో శిర స్థాయిలో నిలిచిపోయారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా వైయస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, చింత రాజేంద్ర, మండలం పార్టీ అధ్యక్షులు, డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం వైస్ ఎంపీపీ గెరిటారెడ్డి, శ్రీరాముల్ రెడ్డి, గిరి రెడ్డి, భాస్కర్, గంగాధర్, ఉన్నం సునీల్, కె.నాగరాజు, వెంకటముని చంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి సర్పంచ్ కృష్ణమూర్తి , ఎంపీటీసీ సుబ్రహ్మణ్యం , మల్లి, ప్రకాష్, కే నాగరాజు, బోనుపల్లి రవీంద్ర నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, బోను పల్లి నాగరాజు, కే ఆనంద్, పి. మంగపతి, డి.సురేంద్ర, వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్నవారికి సాయం అందించడమే

# నైనారు శ్రీనివాసులు నైజం..

### ఘనంగా జన్మదిన వేడుకలు.. తిరుపతిలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** పేద ప్రజలకు ఎవరికైనా ఆపదలో ఏ కష్టం వచ్చినా సాయం కోసం ఆయనను ఆశ్రయిస్తే సాయం చేయడమే నైనారు శ్రీనివాసులు నైజం అని పలువురు కూటమి కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, తిరుమల డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు గురువారం తిరుపతి నగరంలో నైనారు యూత్ అసోసియేషన్, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్, తిరుమల వెంగమాంబ అన్నదాన సత్రం కార్మికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం కర్ణాల వీధి లోని గురు లక్ష్మీ లాడ్జిలో జరిగిన జన్మదిన వేడుకలలో పలువురు నగర ప్రముఖులతో పాటు అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు నైనారు శ్రీనివాసులను స్వయంగా కలిసి శాలువలతో సత్కరించి ఫ్లవర్ బొకేలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో నైనారు శ్రీనివాసులు లాంటి మహోన్నత వ్యక్తి రాజకీయాలలో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అంతకు మునుపు మధ్యాహ్నం తిరుపతి టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రుయా ఆసుపత్రి, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాలలో రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు, ఆయన సతీమణి నైనారు అరుణ భార్గవి దంపతులు ఇద్దరు చేతుల మీదుగా పేదలకు, భక్తులకు 2000 మందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా తిరుమల డిపో ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి కేఆర్ నాయుడు, టూవీలర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, నైనార్ యూత్ అసోసియేషన్ నేత వీర మణికంఠ మాట్లాడుతూ నైనారు శ్రీనివాసులు గత రెండు దశాబ్దాలకు పైగా సామాజిక సేవ కార్యక్రమాలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం చేస్తున్నారన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు అంటే నైనారు ముందు ఉంటారని, ఎవరికి ఏ ఆపద వచ్చినా తనను సాయం కోరి వస్తే సాయం అందించడమే ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితులలో నైనారు ఆధ్వర్యంలో నగరంలో పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు, మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఆయనకు వెంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలు ప్రసాదించి సంతోషంగా ఉండడంతో పాటు రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులతో పాటు , ఆర్టీసీ యూనియన్ నేతలు, జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన కాపు నేతలు, స్నేహితులు, అభిమానులతో పాటు ముని రెడ్డి, గురునాథ్, ప్రభు, ఆచారి, జలేంద్ర, లక్ష్మణరావు, గౌస్ బాషా, పాపయ్య గోపి, వెంకటేష్, రాజా, గుణ పాల్గొన్నారు.

# కోనాపల్లిలో వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన..



**యాదమరి, మేజర్ న్యూస్** డ్రోన్ సహాయంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పొలాలకు సస్యరక్షణ చర్యలు మందులను స్ప్రే చేయవచ్చని వ్యవసాయ శాఖ అధికారి దీప తెలిపారు. గురువారం కోనపల్లి గ్రామంలో రైతు బాబు నాయుడు వరి పొలంలో వ్యవసాయ డ్రోన్ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ మురళి గారు, సహాయ సంచాలకులు శ్రీమతి ఉమ గారు, మండల వ్యవసాయ అధికారి దీప, రైతు సేవా కేంద్రం అధికారులు యాస్మీన్, తులసి రామ్, అనిత, పూజ, మోక్షీశ్వరి, ఎగువమూర్తి, కిసాన్ డ్రోన్ సి.హెచ్.సి గ్రూప్ సభ్యులు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు. డ్రోన్ ఉపయోగంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయడం, కూలి ఖర్చు తగ్గడం మరియు కొత్త సాంకేతికతను వ్యవసాయంలో వినియోగించడం వంటి ప్రయోజనాలను రైతులకు వివరించారు. ప్రస్తుతం చేతితో ఉపయోగించే స్ప్రేయర్ల ద్వారా పిచికారీ చేయడం వల్ల రైతులకు పురుగుమందుల దుష్ప్రభావాలు ఉన్నాయి. డ్రోన్ వినియోగంతో ఈ సమస్యను కూడా తగ్గించవచ్చని తెలిపారు. భవిష్యత్తులో వరి కోత యంత్రం (ప్యాడీ హార్వెస్టర్) వాడకం పెరిగినట్లే, డ్రోన్ పిచికారీ కూడా రైతులకు అవసరమైన సాంకేతికతగా మారుతుంది అని తెలిపారు. అలాగే ఉబరైజేషన్ యాప్ ద్వారా రైతులు తమ ఇళ్ల నుంచే డ్రోన్ సేవలను పొందవచ్చని రైతులకు వ్యవసాయ అధికారి దీప వివరించారు.

# గ్యాస్ సిలిండర్లపై అపోహలు వద్దు - ఆర్‌డిఓ భవాని



**పలమనేరు మేజర్ న్యూస్** పట్టణ సమీపంలోని తాసిల్దార్ కార్యాలయంలో గురువారం గ్యాస్ సిలిండర్ల ఏజెన్సీ నిర్వాహకులతో ఆర్డిఓ భవాని, తాసిల్దార్ ఇన్బానాదం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్యాస్ సిలిండర్లా కొరత ఏర్పడిందని ధరలు భారీగా పెరిగాయని నిరాధార వార్తలను సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యుద్ధం నేపథ్యంలో సరపర నిలిచిపోతుందని అసత్య ప్రచారాలు చేస్తే ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. గ్యాస్ ఏజెన్సీల ద్వారా గ్యాస్ వినియోగదారులకు డొమెస్టిక్ సిలిండర్లు సాధారణంగానే సరఫరా కొనసాగుతుందని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. వినియోగదారులు ఫోన్ ద్వారా సిలిండర్ కోసం ఎలా బుక్ చేసుకుంటారు. అలాగే గ్యాస్ ఏజెన్సీ వారు తమ కుటుంబం వద్దకే సిలిండర్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సిలిండర్ కోసం ఎవరు భయాందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. సిలిండర్లో యధావిధి గానే కొనసాగడం జరుగుతుందన్నారు.



## ఉత్తర క్రియల్లో పాల్గొన్న కామిరెడ్డి

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** మండలంలోని రావులపాడు గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ నలజాం వెంకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా గురువారం నాడు రావులపాడు గ్రామం నందు వెంకయ్య ఉత్తర క్రియల్లో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. అనంతరం శోక సంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసారు. అయన వెంట వైసీపీ యువ నాయకులు గంజి మాతయ్య,గంజి దయా కృష్ణా యాదవ్ తదితరులు ఉన్నారు.

## బోక్కసంపాలెం పంచాయతీని సందర్శించిన కేంద్ర ప్రత్యేక బృందం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్** , శ్రీకాళహస్తి మండలం బొక్కిసంపాలెం గ్రామం కేంద్ర మహిళ స్నేహ పూర్వక పంచాయతీగా ఎంపికలో ఉంది. గురువారం కేంద్రం నుండి ప్రత్యేక బృందం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, జిల్లా అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు పంచాయతీని సందర్శించి మహిళలు చేస్తున్న అభివృద్ధిని పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో న్యూట్రిషన్ ఫుడ్ స్టాల్స్, ఆర్గానిక్ పద్ధతిలో పండించిన కూరగాయల స్టాల్స్ ఏర్పాటు చేశారు. కేంద్రం నుండి వచ్చిన అధికారులను సర్పంచ్ రేఖ దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్ర బృందం మాట్లాడుతూ పంచాయతీని మహిళలు చాలా అభివృద్ధి చేస్తున్నారని త్వరలో పంచాయతీ అభివృద్ధికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కె. సుబ్రహ్మణ్యం, ముని రెడ్డి, మహిళా సంఘాలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నారా లోకేష్ ను కలసిన రుద్రకోటి సదాశివం



**తిరుపతి, మేజర్ న్యూస్ :** నెల్లూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను రేణిగుంట విమానాశ్రయంలో గురువారం సాయంత్రం రాష్ట్ర నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రి నారా లోకేష్ నెల్లూరు జిల్లా పర్యటనకు బయలు దేరి వెళ్లారు. తిరుపతి జిల్లాకు చెందిన పలువురు టిడిపి నేతలు మంత్రి లోకేష్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## చెరువులో పడి మహిళ మృతి.. పోలీసులు దర్యాప్తు

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీపురం చెరువులో పడి ఓ మహిళ మృతి చెందిన ఘటన గురువారం చోటుచేసుకుంది. మృతురాలు లక్ష్మీపురం వినాయక కాలనీకి చెందిన అశ్విని (32)గా పోలీసులు గుర్తించారు. స్థానికుల వివరాల ప్రకారం, కర్ణాటక రాష్ట్రం కోలారు జిల్లా బంగారుపేట తాలూకా కామసముద్రానికి చెందిన సుబ్రహ్మణ్యంతో అశ్వినికి కొంతకాలం క్రితం వివాహం జరిగిందని, వీరికి ఇద్దరు సంతానం ఉన్నట్టు తెలిసింది. కొంతకాలంగా కుటుంబ తగాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో అశ్విని పుట్టింటికి వచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో గురువారం లక్ష్మీపురం చెరువు వద్దకు వెళ్లిన అశ్విని తన బైక్‌ను చెరువు వద్ద ఆపి అక్కడే ఆత్మహత్య చేసుకున్నట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని చెరువులో నుంచి పెళ్లికి తీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

# ప్రజా సమస్యలకే ప్రాధాన్యత-ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ అన్నారు. గురువారం మండలంలోని పాత గుంటలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు సమస్యల కోసం కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఉండడానికి తామే ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడానికి మీ ముందుకు వస్తున్నట్లు చెప్పారు. సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శించరాదన్నారు. కఠినమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని అధికారులును కోరారు అనంతరం పాతగుంట గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. కార్యక్రమంలో



ఎంపీడీవో పురుషోత్తం, తహసిల్దారు బాబు, వెదురుకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ రెడ్డి, టిడిపి పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి చెంగల్రాయిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

# పలమనేరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం

**పలమనేరు మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలమనేరు చర్చి ఎదురుగా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ, అనంతరం నాయకులు కార్యకర్తలతో కలిసి పలమనేరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ వెంకటే గౌడకేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు పంచిపెట్టారు. పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ మాట్లాడుతూ..... ఓడినా గెలిచినా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తోంది వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీనే అని కూటమి ప్రభుత్వం తన అసమర్థ పాలనతో ప్రజల్లోని ప్రతి వర్గంలో వ్యతిరేకత అసహ్యాన్ని మూటకట్టుకుందని..కులం మతం, ప్రాంతంతో సంబంధం లేదని, వైయస్ఆర్‌సీపీ ప్రజల పార్టీ అని అందరికీ అండగా నిలవడమే మా పార్టీ అంతిమ లక్ష్యమని తెలిపారు. 2029లో జరగబోవు ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరి పైన ఉందని, దీనికి మనందరం కంకణబద్ధులై పనిచేయాలని తెలిపారు. బాణాసంచా పేల్చి



సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, చెంగారెడ్డి, నాగరాజ్,కమల్, శ్యామ్, సోమచంద్రారెడ్డి, ముజ్జు, హేమంత్, శ్యామ్ సుందర్ రాజ్, నరేష్, కృష్ణమూర్తి రెడ్డి, రఘునాథ్, హైదర్, సేటు, రెడ్డప్ప రెడ్డి, రమేష్ రెడ్డి, సుందరేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి విత్తన శుద్ధి కర్మాగారం మూసివేయడం తగదు : కార్మికులు ఆందోళన

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులకు అండదండగా ఉండే ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారాన్ని పూర్తిగా మూసివేస్తూ నేడు ఓ ప్రైవేటు పరిశ్రమకు గోడౌనుకు బడుగు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఏపీబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారం నందు రైతులు మరియు ఈ కర్మాగారం నందు ఇక్కడ పనిచేసే కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తూ.. ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారాన్ని మూసి వేయకుండా హేయమైన చర్య అంటూ , ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారాన్ని మూసివేయకుండా రైతులకు మెరుగైన సేవలు అందించే విధంగా పున ప్రారంభించాలని ఏపీ సీడ్స్ మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో 1977లో నిర్మించిన ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారాన్ని కొంతమంది మేనేజర్ల వల్ల రైతులకు సరైన విత్తనాలు పంపిణీ చేయకుండా.. రైతులు తీసుకొని వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ..రైతుల విశ్వాసన్నీ కోల్పోవడంతో రైతులు ఏపీ సీడ్స్ అధికారుల నిర్లక్ష్యాన్ని సహించలేక ..ఏపీ సీడ్స్ కి రావడం మానుకునేసారు.. ఇదే అదునుగా ప్రస్తుతం ఉన్న ఏపీ సీడ్స్ మేనేజర్ లక్షలాదిమందికి తిండి పెట్టే ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారాన్ని ఓ ప్రైవేటు పరిశ్రమకు గోడౌన్ బాడుగకు ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు ?ఎవరి అనుమతితో శ్రీకాళహస్తికే తలమానికమైన రైతులకు అండదండగా ఉండే ఏపీ సీడ్స్ విత్తనశుద్ధి



కర్మాగారాన్ని ప్రైవేటు పరిశ్రమలకు ఇస్తున్నారని ఏపీ సీడ్స్ అధికారులను ప్రశ్నించారు. శ్రీకాళహస్తి నుండి ప్రజా ప్రతినిధులు రైతుల క్షేమం కోరే నాయకులు ఇప్పటికైనా ఈ ఏపీ సీట్స్ విత్తన శుద్ధి కర్మాగారానికి మంచి అధికారులు నియమించి రైతులకు మంచి విత్తనాలను అందజేసి. రైతులు తెచ్చే ధాన్యాన్ని కొనుగోలు చేసి.. రైతుల విశ్వాసం చేకూర్చుకునే విధంగా ఈ కర్మాగారాన్ని కొనసాగించే విధంగా కార్యాచరణ చేపట్టాలని కోరారు.. రైతులకి న్యాయం జరగని పక్షంలో నియోజకవర్గంలో రైతులతో పెద్ద ఎత్తున ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారం నందు నిరసనలు తెలియజేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ విత్తన శుద్ధి కర్మాగారం యూనియన్ ప్రెసిడెంట్ మున్నయ్య, ఈశ్వర్ రెడ్డి, మరియు సభ్యులు బాబు, ముని రామయ్య, ఏపీ సీడ్స్ కార్మికులు మరియు శ్రీకాళహస్తి నియోజకవర్గం రైతులు తదితరులు పాల్గొన్నారు.

# షాప్ కట్టర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కలికిరి



**బంగారుపాళ్యం: మార్చ్ 12 మేజర్ న్యూస్:** మండల పశు వైద్యశాలలో గురువారం సాయంత్రం పశువుల గడ్డి కోసే మిషన్లను 101 స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ స్థానిక నాయకులు అధికారులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో,ఎన్. పి జయచంద్ర నాయుడు,టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్.పి ధరణి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్,మాజీ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కొక ప్రకాష్ నాయుడు, రైతు సంఘ అధ్యక్షుడు నేతాజీ నాయుడు, తగ్గువారి పల్లి ఉపసర్పంచ్ లోకనాథ నాయుడు, సింగల్ విండో చైర్మన్ హేమచంద్ర నాయుడు, మోహన్ నాయుడు, సూరి నాయుడు,తుంబ కుప్పం క్లస్టర్ ఇంచార్జి రమేష్, మండలంలోని టిడిపి నాయకులు, ఏపిఎం రూతు, అధికారులు, పాడి రైతులు, ఫార్మా మిత్రాలు సునీత, రాణి,మాలతి, అకౌంట్ దివ్య,పాల్గొన్నారు.




# కార్మికులకు రెగ్యులర్ గా హెల్త్ క్యాంప్

పలమనేరు మేజర్ న్యూస్ : పలమనేరు పురపాలక సంఘ పరిధిలోని పారిశుధ్య కార్మికులకు యూ పి హెచ్ సి డాక్టర్ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. నారి లీడ్స్ స్వచ్ఛత ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ శిరీష, యూపీహెచ్సీ డాక్టర్ కుమారి, చందన ప్రియ, సబ్ యూనిట్ అధికారి జయశంకర్, మున్సిపల్ కార్మికులు వార్డు సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# బిజిగానిపల్లిలో స్టార్ క్రాకర్స్ షాపు తనిఖీ

## ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

## డీఎస్పీ సూచనలు

**కుప్పం, మేజర్ న్యూస్ :** కుప్పం నియోజకవర్గ పరిధిలోని గుడుపల్లి మండలం, బిజిగానిపల్లి గ్రామంలో ఉన్న స్టార్ క్రాకర్స్ షాపును కుప్పం డీఎస్పీ పార్థసారథి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ లు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా షాపులో ఉన్న క్రాకర్స్ స్టాక్‌ను వారు పరిశీలించి, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని తనిఖీ చేశారు. ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై షాపు నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రత్యేకంగా క్రాకర్స్ నిల్వ విషయంలో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే షాపులో అగ్నిమాపక పరికరాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని, అనుమతించిన పరిమితిలోనే స్టాక్ నిల్వ ఉంచాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని పోలీసులు తెలిపారు.




# ఘనంగా వైఎస్ఆర్సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం కేంద్రంలోను కొత్తపల్లి మిట్ట లోను వైఎస్ఆర్సిపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఆదేశాలతో, ఇన్చార్జి కృపా లక్ష్మి సహకారంతో ,ఉమ్మడి జిల్లా వైఎస్ఆర్సిపి ఉపాధ్యక్షులు గురవారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వైయస్ రాజశేఖరరెడ్డి రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి జెండా ఎగరవేసి, భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ .... వైఎస్ఆర్సిపి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు మనీ ఎంపీపీ సరిత జనార్ధన్ జిల్లా క్రియాశీలక కార్యదర్శి విజయ్ బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్యామ్ రాజ్ రిటైర్డ్ టీచర్ చంద్రశేఖర్, దొరస్వామి గోవింద్ రెడ్డి సుధాకర్ యుగంధర్ శేషాద్రి సర్పంచ్ మార్ కొండయ్య ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

